స్థాపితం 19-5 రిజిస్టర్డు నెం. H 5

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 297 :: హైద్రాబాద్ 29-11-1960 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

దార్లపూడిలో 300 ఇండ్లు దగ్ధం

హైద్రాబాద్, నవం 28: విశాఖపట్నం జిల్లా దక్షిణ ప్రాంతంలోని దార్లపూడి అను గ్రామములో యీ నెల 26 వ తేదిన ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి 295 ఇండ్లకుపైగా పరశురామప్రతి అయినట్లు నేడిక్కడికి వర్తమానం అందింది. ప్రాణనష్టం జరుగలేదు. కాని యీ అగ్నిప్రమాదంలో నష్టమైన ఆస్తి విలువ 50 వేలు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

యు. పి. నాయకత్వానికి మంత్రివర్గ పక్ష అభ్యర్థి నిర్ణయం

లఖ్నో, నవం 28: రేపు నూతన నాయకుని ఎన్నికకై జరుగనున్న యు. పి. కాంగ్రెసు శాసనసభాపార్టీ సమావేశంలో నాయకత్వానికి ప్రస్తుత పి. డబ్ల్యు. డి. మంత్రిచే ధరీ గిరిధరలాల్ ను పోటీకి నిలుపవలానికి నేడు మంత్రివర్గ పక్షంవారు నిర్ణయించారు. గిరిధరలాల్ ఇంటనే జరిగిన యీ సమావేశానికి పార్టీలోని 378 మందికి 190మందివోజరయ్యారు. శ్రీగిరిధరలాల్ యు. పి. మంత్రులందరిలోకి సీనియర్, వెనుకబడినతరగతులకు చెందినవాడుకూడా.

సమగ్ర పాలపథకంఖర్చు చేర్చకుండా 3వ ప్రణాళిక అంచనా

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వ సూచన

పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీ పళ్ళంరాజు తెలిపిన

రాష్ట్ర శాసన సభ శీతకాల సమావేశ ప్రారంభం

హైద్రాబాద్, నవంబరు 28

తృతీయ ప్రణాళిక అంచనానుండి హైద్రాబాదు - విజయవాడ సమగ్ర పాల సరఫరా పథకానికయ్యే ఖర్చు 3.6 కోట్లను మినహాయించాల్సిందిగా రాష్ట్రప్రభుత్వము కేంద్రానికి నిర్దిష్టమైన అభ్యర్థన పంపక పోయినప్పటికీ గత జులై 27న కేంద్ర డిప్యూటి ఆహారమంత్రికి ఇష్టాగోష్ఠి సమావేశంలో సూచించబడినట్లు రాష్ట్ర పశుసంవర్ధనశాఖ మంత్రి శ్రీ ఎం. పళ్ళం రాజు తెలిపారు.

రాష్ట్రశాసనసభ శీతకాల సమావేశము యీసాయంత్రము ప్రారంభమైంది, ఇది డిసెంబరు 11 వరకూ కొనసాగుతుంది.

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయములో శ్రీపళ్ళం రాజు యీ విషయాన్ని శ్రీయల్లమంచాలెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ వెల్లడించారు. ఈ సమగ్ర పాల పరఫరా పథకము ప్రకారము విజయవాడలో ఏర్పాటు చేయబడే పాల ప్లాంటు ద్వారా రోజూ హైదరాబాదుకున్న 5 వేల శేర్లు, విజయవాడ, గుంటూరుకు 26వేల శేర్లపాలు లభిస్తాయి. మరో 75వేల శేర్లపాలు ప్రాసెసింగుకు లభిస్తాయి. ప్రథమ దశలో హైద్రాబాద్ నగర డయరీ ద్వారా 50వేల శేర్లపాలు పొరకగలవు. భవనాలు ప్లాంటుకూడా రోజూ 2న్నర లక్షల శేర్ల పాలను సరిపడునట్లు ఏర్పాటుఖాయి.

ఈ సమగ్ర పథకానికి నాందిగా జంటనగరాల్లో పైలట్ పాలసరఫరా పథకము అమలులోకి తేబడిందనీ అది సరిగా పనిచేయడము లేదన్న ఫిర్యాదులేమీ ప్రభుత్వానికి రాలేదనీకూడా మంత్రి శ్రీ పళ్ళం రాజు శ్రీ గున్నయ్యకు తెలిపారు.

నల్లకుంట ప్లేగు ఆసుపత్రి మార్చబడదు

శ్రీమతి కమలాదేవి ప్రశ్నకు జవాబిస్తూ ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నల్లకుంటప్రాంతం పిరికి దూరముగా ఉన్న రోజులలో నల్లకుంట ప్లేగు ఆసుపత్రి ప్రస్తుతం ఉన్నచోట యేర్పాటైందనీ యిప్పుడు దాన్ని మార్చే తలంపు ఏమీలేదనీ దానివల్ల పరిసర ప్రజల ఆరోగ్యానికేమీ భంగం ఉంటుందనీ యెవరూ నిర్ధారించలేదనీ అన్నారు. దాన్ని ప్రభుత్వ జ్వర చికిత్సాలయముగా మార్చారనీ దానికి ప్రసూతిశాఖ మున్నగునవి చేర్చే ఉద్దేశములేదని కూడా ఆయన చెప్పారు.

మూడో ప్రణాళికలోపోస్టుగ్రాడ్యుయేట్ వైద్యవిద్యాకేంద్రాన్ని అఖిల భారత ప్రాతిపదికపై నిపుణులతయ్యారికి హైద్రాబాద్‌లో యేర్పాటుచేసే విషయం కేంద్రంతో సమాలోచింపబడుతున్నట్లు శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు ఆయనే జవాబిచ్చారు.

ఎరువుల కొరత

వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీకాశిరెడ్డికి జవాబిస్తూ 59-60 లో కేంద్రం నుండి 100781 టన్నుల రసాయనిక ఎరువులు అభించాయనీ అయినా 102619 టన్నుల ఎరువు వరకూ కొరతఉందనీ కోటా పెంచుతామని కేంద్రం అంగీకరించిందనీ అన్నారు.

సంఘ సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి మాసుమా బేగం శ్రీ గున్నయ్య ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్రలో 9427 గురితో మొత్తం 381 నస్సిడైజ్జు సంఘ సంక్షేమ హాస్టళ్ళు (హరిజన బాల బాలికలకు) ఉన్నాయనీ తెలంగాణలో 1888 మందితో 64 హాస్టళ్ళున్నాయనీ తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్ళు ఆంధ్రలో 54 (8028 మందితో), తెలంగాణలో 28 (1878 గురితో) ఉన్నాయన్నారు.

మూడో ఫైనాన్స్ కమిషన్

మూడో ఫైనాన్స్ కమిషన్ నియమింపబడనున్నట్లు తెలిసినప్పు రాష్ట్ర ప్రతినిధిగా ఎవరినీ పంపుటలేదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ యల్లమంద రెడ్డికి జవాబిచ్చారు. ముసుపు రెండు సార్లుకూడా రాష్ట్రాన్ని సంప్రదించకుండానే కేంద్ర కమిషన్లను నియమించి ఉన్నదని ఆయన అన్నారు.

తెల్లలగూడి గ్రామంలో విజయనగర సామ్రాజ్యానికి చెందిన 15 బంగారు నాణాలు దొరికితే నమార్ నగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని హోంమంత్రి శ్రీ మందుముల నరసింగరావు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు తెలిపారు. అవి హైద్రాబాద్ మ్యూజియం క్యూరేటర్ అధీనం చేయబడ్డాయి.

సమాచారశాఖ డైరెక్టర్ పదవి

నార్లకమిటీ సిఫార్సుల ప్రకారం సమాచారశాఖ డైరెక్టరుగా తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో రచనా సామర్థ్యం జర్నలిజంలో అనుభవం గల వ్యక్తి నియమింపబడాల్సి ఉండగా చాల దూరం ఆలోచించి తెలుగు తెలిసిన ఐ.ఎ.ఎస్. అధికారిని ప్రభుత్వం నియమించిందనీ ఇప్పుడేమీ యిక మార్పు ఉండదనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీ జానప్పకు తెలిపారు. తూర్పుగోదావరి నుండి ఖమ్మంకు మార్చబడిన భద్రాచలం వెంకటాపురం తాలూకాల్లోని వారికి ప్రభుత్వోద్యోగాలకై వయః పరిమితి 25 నుండి 31 సంవత్సరాలకు పెంచుతారా అన్న మహ్మద్ తహిల్ ప్రశ్నకు లేదని ఆయన జవాబిచ్చారు.

సాంకేతిక వృత్తివిద్యా కేంద్రాలు

శ్రీ మానప్పు ప్రశ్నకు జవాబిస్తూ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు హైద్రాబాదుజిల్లాలో 10, వరంగల్ లో 5, నిజామాబాదులో 2, మహబూబ్ నగర్ లో 1, తూర్పుగోదావరి జిల్లాలో 3, అనంతపూర్ లో 3, విశాఖలో 3, చిత్తూరు కడప జిల్లాలలో ఒక్కొక్కటి నెల్లూరులో 4, గుంటూరు, కర్నూలు, కృష్ణా జిల్లాల్లో ఒక్కొక్కటి సాంకేతిక వృత్తి విద్యా కేంద్రాలున్నాయని తెలిపారు.

నదీజలాల పంపిణీవివాదంపై రాష్ట్రశాసనసభలో నాల్గుదినాల చర్చ

కృష్ణా గోదావరి నదీజలాలపంపిణీ సమస్యను గురించి చర్చించడానికి రాష్ట్రశాసనసభలో నాలుగుదినాలను స్పీకర్ శ్రీ కాశీశ్వరరావు కేటాయించారు. ఈచర్చ నవంబరు 30 నుండి డిసెంబర్ 3 వరకు జరుగుతుంది. శ్రీమతి అమ్మన్నరాజా (శాం), శ్రీ రాజగోపాల నాయుడు (స్వ) యీ విషయమై రెండు తీర్మానాలు ప్రతిపాదించారు.

ఈ విషయమై ప్రభుత్వం అప్రమత్తంగానే ఉన్నదని పేర్కొంటూ శ్రీ వానిలాల గోపాల కృష్ణయ్య (స్వ) తెచ్చిన వాయిదాతీర్మానాన్ని స్పీకర్ నిరాకరించారు. నదీజలాల వివాదంపై వివుల నివేదిక సభ్యులకు ముందుగా అందజేయబడగలదని మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ప్రకటించారు.

డిసెంబరు 4, 5, 6 తేదీలలోరాష్ట్ర శాసనసభా తృతీయ పంచవర్ష ప్రణాళికను గూర్చి చర్చిస్తుంది.

స్పృహతప్పిన కమ్యూనిస్టు ఎం. ఎల్. ఏ.

ఈ సాయంత్రం కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ డి. నరసయ్య (తూర్పుగోదావరి) [illegible] హాజరై అకస్మాత్తుగా స్పృహ తప్పినందు[illegible] శ్రీ పి.వి.జి. రాజు [illegible] అంబులెన్స్‌ను పిలిపించి సభ్యుని పరీక్ష చేయించారు, తరువాత ఆయనను ఆసుపత్రిలో చేర్చారు.

అతిసారంతో బాధపడుతూకూడా శ్రీ సత్యనారాయణ నేడు శాసన సభకు వచ్చారు. ఆయనకు నీరసం ఎక్కువై ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్య గదిలో విశ్రమించడానికి పోయినప్పుడు స్మృతి తప్పింది. డాక్టర్లువచ్చి పరీక్షించి ప్రమాదంలేదని చెప్పి ఆసుపత్రిలో చేర్చారు.

శ్రీమతి రోడామిస్త్రీ ప్రమాణ స్వీకారం

జూబ్లిహిల్స్ నియోజకవర్గంనుండి ఉపఎన్నికలో అసెంబ్లీకి కాంగ్రెసు అభ్యర్థినిగా గెలుపొందిన శ్రీమతి రోడా మిస్త్రీ నేడు శాసనసభలో ప్రమాణస్వీకారం కావించినది.

అధ్యక్షవర్గం ప్రకటన

ఈవేళ స్పీకర్ శ్రీ కాశీశ్వరరావు సభాధ్యక్ష వర్గంగా శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీ పి. నర్సింగరావు, శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీ పి. సత్యనారాయణల పేర్లు ప్రకటించారు. దరఖాస్తులకమిటీకి శ్రీ మతి సదాలక్ష్మి, శ్రీ ఎస్. సి. శేషాద్రి, శ్రీ జె. వి. ముత్యాలరావు, శ్రీ వి. శంకరయ్య, శ్రీ డి. కొండా చౌదరులను ఆయన నియమించారు.

అయిదుబిల్లులఆమోదం

ఈవేళ రాష్ట్రశాసనసభలోఅటవీ, మత్స్య, పశు సంవర్ధక శాఖల మంత్రి శ్రీ ఎం. పళ్ళంరాజు ప్రవేశపెట్టినఅరు బిల్లులు ఆమోదింపబడినాయి. వీటిపై చాల కొద్దిగా మాత్రమే చర్చ జరిగింది. శ్రీయుతులు వెల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూ), వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ), నాగినేని వెంకయ్య, (స్వతంత్ర), పి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర), తొల్లముదారెడ్డి (కమ్యూ) మున్నగువారు చర్చల్లోపాల్గొన్నారు.

ప్రతిపక్షాల సవరణలు వీగిపోయాయి. భారతఫిషరీస్ ఆంధ్రప్రదేశ్ విస్తరణ (సవరణ) బిల్లు సంయుక్త సెలెక్టు కమిటికి పంపాలన్న ప్రతిపాదన ఓడిపోయింది.

నేడు ఆమోదింపబడిన బిల్లుల ద్వారా ఆంధ్రలో అమల్లో ఉన్న చట్టాల్ని తెలంగాణకు విస్తరింపజేయడ మౌతుంది. అవి: ఇండియన్ ఫిషరీస్ (ఆంధ్రప్రదేశ్ విస్తరణ సవరణ) బిల్లు, మద్రాసు పశు సమభివృద్ధి (రాష్ట్ర విస్తరణ సవరణ)బిల్లు, ట్రాండర్స్, పార్సిబిల్లు, మద్రాసు పశుశాల బిల్లు, మద్రాసు రిండర్ పెస్టు బిల్లు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైద్రాబాద్.

1961 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

స్టాల్స్ కొరకు దరఖాస్తులు అంగీకరించుటకు

రేపే ఆఖరి తేది.

గాంధీ ఆసుపత్రి (కె.ఇ.ఎం. ఆసుపత్రి) లో కొత్త విభాగపు భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య 26 వ తేదీన ప్రారంభోత్సవం జరిపి ప్రసంగిస్తున్నప్పటి చిత్రం.

నూజివీడు తాలూకాకు నాగార్జున సాగర్ నీరు

ఎడమ కాల్వ పొడిగింపుద్వారా రెండో దశలోనే అందజేయించాలని అభ్యర్థన

నూజివీడు, నవం 28 [illegible] "కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన "సెంట్రల్ మెడికల్ సర్వీసు" ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమ్మతించిందనీ ప్రభుత్వ డాక్టర్లకు నేటికవ [illegible] కల్పించి [illegible] యడమ నిర్మించడానికి రాష్ట్రప్రభుత్వం యోచిస్తున్నదనీ నూజివీడు పంచాయతీసమితి సభ్యుల సమావేశం ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. రాజు తెలియజేశారు."

నూజివీడు పట్టణానికి యీ నెల 28న వచ్చినప్పుడు అనేక కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. అమెరికన్ హాస్పటల్ లోని క్రొత్త విభాగానికి ప్రారంభోత్సవం జరిపారు. స్థానిక ప్రభుత్వఆస్పత్రిలోని పేషంట్ వార్డును ప్రారంభించారు. ఆ సందర్భంలో జరిగిన సభకు శాసనసభ్యులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. కృష్ణా జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ టి. నారాయణరెడ్డి స్వాగతోపన్యాసంలో భవన నిర్మాణానికి, ఇతర వసతులకు రు. 80.800 ఖర్చయిందనీ రోగులకు పడకలు 8 నుండి 20 వరకు పెంచబడినవనీ. మూడవ ప్రణాళిక అంతానికి అన్ని వసతులు సమకూరగలవనీ తెలిపారు.

మంత్రి శ్రీ రాజు ప్రసంగిస్తూప్రతి సంవత్సరం వైద్య, ప్రజారోగ్యకార్యక్రమాలకు సుమారు ఏడున్నర కోట్ల ధనంవినియోగింపబడుతోందనీ, రాష్ట్ర బడ్జెట్టుమొత్తంలో 10 వ శాతం యీ కార్యక్రమాలకు కేటాయింపబడుతోందని తెలిపారు. మూడవ ప్రణాళికలో వైద్యానికి రు. 7.50 కోట్లు, ఆరోగ్యానికి 5 కోట్లు, మంచినీటివసతులకు ఆరున్నర కోట్లు వెచ్చింపబడగలదనీ, యీవిధంగా వైద్య,ప్రజారోగ్యకార్యక్రమాలకు ప్రాధాన్యత హెచ్చింపబడుతున్నదనీ ఆరోగ్య శాఖా మంత్రి తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి డాక్టరు శ్రీ వి. కె. రామామజాచార్యులు వందన సమర్పణం గావించారు.

తరువాత మంత్రి పంచాయతీసమితి సభలో ఉపన్యసించారు. నూజివీడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు సభాధ్యక్షత వహించారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ గోగినేని బలరామ కృష్ణమూర్తి మంత్రికి స్వాగతమిస్తూ తమపంచాయతీలు తలపెట్టిన మంచినీటి సరఫరాకై ప్రభుత్వం ఋణమిచ్చేటందుకు తోడ్పడాలనీ, మెట్టప్రాంతమైన నీటివసతులు లేని నూజివీడు తాలూకాకు నాగార్జున సాగర్ ఎడమ కాలువను పొడిగించి నీటివసతి రెండవ దశలోనే కలుగజేయాలనీ విన్నవించారు.

హైద్రాబాద్ ఆబ్జర్వేటరీస్ బిల్లు పరిశీలన రేపటికి వాయిదా పడింది.

చెరకు సవ్వయి క్రయముల క్రమపరిచేందు కుద్దేశించిన బిల్లుపై పరిశీలన ముగియకుండానే నేడు సభవాయిదా పడింది. ఈబిల్లును వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రవేశపెట్టారు.

స్టేన్లివిల్లీకి లుముంబా నిరాటంక ప్రయాణం

లియోపాల్డువిల్లీ, నవంబర్ 28

గత 2 నెలలుగా దాదాపు గృహనిర్బంధములో ఉంచబడిన కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబా గతరాత్రి స్టేన్లివిల్లీలోని తన కుటుంబ గృహానికి వెళ్లాడు.

అతడు వెళ్తుంటే అతని ఇంటిని కాపలాకాస్తున్న మొబుటు సేనలు ఏమీ జోక్యం కలిపించుకోలేదు.

డిసెంబర్ 5 న కాంగో సామరస్య సంఘం సమావేశం జరిగేనాటికితాను తిరిగివస్తాననిలుముంబాప్రకటించాడు

ఇటీవల జెనీవాలో లుముంబా శత్రువు చనిపోయి స్టేన్లివిల్లీ తీసుకు రాబడగా ఖనన క్రియలకు వెళ్ళే నిమిత్తం లుముంబా సమితి రక్షణ అడిగితే మంజూరుకాలేదు.

తాను తిరిగి వచ్చిన తరువాత ప్రెసిడెంట్ కసవాబును కలుస్తాననికాంగో ప్రధానిగా తాను కటాంగాఅధ్యక్షుడు పాంజే, కాంగో అధ్యక్షుడు కసవాబులతో రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొంటాననీ కూడా లుముంబా అన్నాడు.

స్టేన్లివిల్లీలుముంబాబలగంఉన్నప్రదేశం లుముంబా రహస్యంగానే పారిపోయాడనీ అతనితోపాటు స్టేన్లివిల్లీకి కాంగో [illegible] తల స్థిక [illegible] యెర్ర బొమ్మల్లు [illegible] పోయారన్నారు. [illegible]

[illegible] గ్రామ [illegible] పాట్ బ్రహ్మయ్య [illegible] ఉద్దేశాలను తెలియజేసి గ్రామీణ ప్రజల వృద్ధికి కృషి చేయవలసిందిగా సభ్యులకోరారు.

[illegible] కు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ టి. డి. ప్రభాకరరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

మద్యనిషేధం అమలుకు కొత్త శాఖ

నెల రోజులలో పని ప్రారంభించాలని మంత్రివర్గ నిర్ణయం: కమిటీ నివేదిక పరిశీలన

హైద్రాబాద్, నవం 28

ఇంతవరకూ పోలీసులు నిర్వహిస్తున్న మద్యనిషేధము అమలుకు నూతన ఏజన్సీని నెలలోల్పాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము నేడు నిర్ణయించినది. ఈకొత్త ఏజన్సీ రెవిన్యూబోర్డు క్రింద పని చేస్తుంది. ఒక నెల రోజులలో అది పని ప్రారంభిస్తుంది.

మంత్రివర్గ సమావేశానంతరము ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.పి.పాయ్ విలేఖర్లతో ముచ్చటిస్తూ రాష్ట్రంలో మద్యనిషేధము అమలును పరిశీలించి దాన్ని కట్టుదిట్టముగా అమలు జరపడానికి తగు చర్యల్ని సూచించే నిమిత్తము రాష్ట్రప్రభుత్వము నియమించిన కమిటీ నివేదికను మంత్రివర్గం నేడు పరిశీలించినదన్నారు,

నూతనశాఖకు కావలసిన సిబ్బంది. ఇతర వివరాల్ని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, హోంమంత్రి శ్రీ మందుముల నర్సింగరావు, ఆబ్కారీ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ రూపొందిస్తారు.

గుప్తనిధిని రు. 1కోటికి పెంచే సంకల్పం

రాష్ట్ర కంటింజెన్సీ నిధిని రు. 60 లక్షల నుండి రు.1 కోటికి హెచ్చించడానికి ఉద్దేశించిన బిల్లును నేడు ప్రారంభమైన శాసనసభా సమావేశంలో ప్రతిపాదించాలని రాష్ట్ర మంత్రివర్గం నేడు నిర్ణయించినది

ఇతర రాష్ట్రాలతో పోల్చితే యీ నిధి చాలతక్కువగా ఉందనీ అందువలన రాష్ట్రప్రభుత్వం చాల యిబ్బందుల్ని ఎదుర్కొంటున్నదనీ అధికార ప్రతినిధి అన్నారు. మద్రాసుకు కోటి న్నర మైసూరుకు 2 కోట్లు బీహార్ 3 కోట్లు, బొంబాయికి 5 కోట్లు నిధి ఉన్నది.

సరస ధర డిపోలు

విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, చీరాల, నెల్లూరులలో అదనముగా సరస ధర షాపుల్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినది.

ప్రస్తుతం సరసధరషాపులలో చాల తక్కువ బియ్యమే కొనబడుతున్నదని అధికార ప్రతినిధి అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోను మారు 1100 సరసధర డిపోలలో గతఆరునెలలలో 10 వేల టన్నుల బియ్యమే కొనబడినవన్నారు.

సమాచారశాఖ విస్తరణ

నార్ల కమిటీ సిఫార్సులపై సమాచార, ప్రజాసంబంధాల శాఖలో మరో 47 గురిని నియమించడము ద్వారా ఆ శాఖను విస్తరింపజేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించినది.

అందులోఇద్దరు డివిజనల్ రేడియో ఇంజనీర్లు, ఒక ఎగ్జిబిషన్ ఆఫీసర్, ఒక అకౌంట్సు ఆఫీసర్, తెలుగు ప్రచురణల సంపాదకుడు, ఒక లయజన్ ఆఫీసర్, మరో లయజన్ ఆఫీసర్ విజయవాడలో-మిగిలినవారు గుమస్తాలు నియమించబడుతారు.

పరిపాలనా సంస్కరణల నివేదిక పరిశీలన

పరిపాలనా సంస్కరణల కమిటీ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కాంగోనుండి భారత సేనల ఉపసంహరణ

రాజ్యసభలో సూచనకు ప్రధాని నిరాకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 28

కాంగోనుండి భారతీయ సైనికులనూ, ఇతర భారతీయాధికారులను భారతప్రభుత్వము ఉపసంహరించుకోవాలన్న సూచనను యీ వేళ రాజ్యసభలో ప్రధాని శ్రీ నెహ్రూ నిరాకరించారు.

మన దళాల ఉపసంహరణ బలహీనమైన అశాంతిధనీయ దృక్పథమని ప్రధాని అన్నారు. సమితి ఉన్నత కార్యదర్శి మనకు కావలసిన భద్రతలు కల్పిస్తాడు. వాటికోసము మనము వాగ్దానాలు కోరి లాభములేదు. అతడే ఎన్నో కష్టాల్ని ఎదుర్కోవలసి వస్తున్నది. సమితిలో భాగముగా మనమూ ఆకష్టాల్ని ఎదుర్కోవలసిందే అని శ్రీ నెహ్రూ అన్నారు. దౌర్జన్యాలు ఇక జరుగకుండా భారత ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటుందన్న శ్రీ ఎస్. ఎం. లింగం ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమితి అధ్యక్షునికి, ఉన్నత కార్యదర్శికి మన దృక్పథం తెలుపడమే చర్యఅన్నారు. సమితినుండి గాయపడిన వారికి నష్ట పరిహారమేమీ ఇండియా కోరలేదని కూడా చెప్పారు.

ఇండియా [illegible] ప్రస్తుతము [illegible] స్థాయిలో రంగూన్‌లో సాగుతున్న ఇండియా-చైనా సరిహద్దు చర్చలు నవంబరాఖరుతో పూర్తి కావనీ మరో వారం కొనసాగుతాయనీ మరో ప్రశ్నకుప్రధానినెహ్రూరాజ్యసభలో చెప్పారు. మరో ప్రశ్నకు జవాబుగా ఆయనయీచర్చలుమొదలైనతర్వాత చైనా విధానంలో మార్పు ఏమీ సంభవించలేదన్నారు. ఈ చర్చల పేరుతో సమయం చూసుకొని చైనావారు బలపడడంలేదుగదా అన్నప్రశ్నకుశ్రీ నెహ్రూజవాబిస్తూ చర్చలు ఇండియా కోర్కెపైనే సాగుతున్నాయనీ చర్చలుజాదంటే గత్యంతరం యుద్ధమేననీ ఇకబలపడడమనేదిఇరు పక్షాలకూ సంబంధించి ఉంటుందనీపేర్కొన్నారు.

దాదా- నాగర్ హవేలీలకు తంతి తపాలా సౌకర్యం

రాజ్యసభలో మరో ప్రశ్నకు డిప్యూటిమంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ జవాబిస్తూ దాద్రా- నాగర్ హవేలీలకు తంతి తపాలా సౌకర్యాలు విస్తరించడానికి భారత ప్రభుత్వం అంగీకరించినదనీ 1960 అక్టోబరు 17 నుండి పరిపాలనా వ్యవహారాలకై ఒక సీనియర్ అధికారినికూడా నేటాయించిందనీ తెలిపారు.

లోకసభలో గత సమావేశమందు ఆమోదింపబడిన కట్నాలబిల్లును యీ వేళ రాజ్యసభ పరిశీలించడం ప్రారంభించింది. దాదాపు 258 క్లిటిక్ స్టాట్యూట్‌లను భారతదేశానికి ఇకవర్తింపకుండాచేసే బిల్లునునేడు రాజ్యసభ ఆమోదించింది.

వచ్చే ఎన్నికల్లో 20సీట్లకు రాష్ట్ర సోషలిస్టుపార్టీ పోటీ

హైద్రాబాద్, నవం 28

సోషలిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నిన్న యిక్కడ సమావేశమై వచ్చే జనరల్ ఎన్నికల్లో 20 స్థానాలకు పోటీ చేయ నిశ్చయించింది. శ్రీయుతులు బి. సత్యనారాయణరెడ్డి (కార్యదర్శి), బరిరిబిశాల్ పిట్టి, మజ్రుద్దీన్, జె. రామలింగయ్య, ఎర్రమైసయ్యలతో పార్లమెంటరీబోర్డు ఏర్పాటు చేయబడింది.

ఫిబ్రవరి నాటికి రాష్ట్రములో ఈ నివేదికను మంత్రివర్గ సభ్యులకు శాఖాధిపతులకూ సర్క్యులేటు చేసినట్లు తెలుస్తున్నది.

కమిటి సుమారు 100 సిఫార్సులు చేసిందట. కార్యదర్శులు, శాఖాధిపతుల సంబంధం వారి ఆర్థికహక్కుల్ని గురించిముఖ్యంగా పేర్కొనబడినదట.

జాతీయ సైకవిద్యార్థి దళ దినోత్సవాలు

గోషామహాల్ స్టేడియంలో సైనిక కవాతు పదర్శన

హైద్రాబాద్, నవంబర్ 28

జాతీయ సైనిక విద్యార్థిదళంవార్షికోత్సవాన్ని ఈసంవత్సరం డిసెంబరు 4 వ తేదీన ఆంధ్రప్రదేశ్ అతిథైభవముగా నిర్వహించనున్నది. ఈ దళం ఆంధ్రప్రదేశ్ లో విశేషాదరాభిమానాలను చూరగొన్నది.

హైదరాబాదు, సికిందరాబాదు నగరాలు రెంటిలోనూగల జాతీయ సైనిక విద్యార్థి దళం అన్నియానిట్లు సిబ్బంది ఆఫీసర్ స్టేడియంలో [illegible] ఆకవాతు పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సైనికవందనం స్వీకరిస్తారు. హైద్రాబాదులోని 15 వ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ సీనియరు డివిజను శాఖలూకు 12 మంది సైనిక విద్యార్థినులువిమానాలనమూనాప్రదర్శనంనిర్వహిస్తారు.ఆరోజున రాష్ట్రంలోఅన్ని ప్రాంతాలలోనూజాతీయ సైనిక విద్యార్థి దళం సీనియరు డివిజను యూనిట్లు, రైఫుల్ దళాలు సైనిక కవాతులను జరుపుతాయి.

వర్తమాన సంవత్సరంలో విశాఖపట్టణంలోని ఆంధ్రవైద్యకళాశాలలో నౌకాదళ వైద్యయూనిటు ఒకటి కొత్తగా నెలకొల్పబడడంగమనార్హం. దేశంమొత్తంమీద యిది రెండవది. మొదటిది బొంబాయిలో వున్నది. ఆ యూనిటు ఉత్సాహవంతులైన అనేకమంది సైనిక విద్యార్థులను ఆకర్షిస్తున్నది. ఆఫీసర్ల శిక్షణ యూనిటు కూడా క్రమాభివృద్ధిని సాధిస్తున్నది.

ఆంధ్రప్రదేశులోని సైనిక విద్యార్థి దళం సిబ్బంది యొత్తంసంఖ్య 1,16,200 అందులో సైనిక, నౌకా, వైమానిక సీనియరు విద్యార్థులు, విద్యార్థినులు, జూనియరు విద్యార్థులు, విద్యార్థినులూ వున్నారు. జాతీయ సైనిక విద్యార్థిదళం శాఖాలూకు రైఫుల్ దళం కూడాఅభివృద్ధిచెందుతున్నది దానిని నెలకొల్పినప్పుడు అంటే 1959-60లో 8 వేల మంది మాత్రమేవున్నారు. ఇప్పుడు ఆసంఖ్య 11,111కు చేరింది.

సైనిక విద్యార్థుల శిక్షణతో పాటు విద్యాసంస్థల లెక్చరర్లు, ప్రొఫెసర్లకు శిక్షణ కూడా శీఘ్రంగా కొనసాగుతున్నది. జాతీయసైనిక విద్యార్థిదళము శాఖాలూకు ఆఫీసర్ల శిక్షణ పాఠశాలలో 54 మంది లెక్చరర్లు, ప్రొఫెసర్లు, శిక్షణ పొందారు. ప్రీ - కమిషన్ శిక్షణ ముగిసినతర్వాత వారినిజాతీయసైనిక విద్యార్థిదళం రైఫుల్ దళ నాయకులుగా నియమిస్తారు.

సైనిక విద్యార్థులలో బృందభావాన్ని పెంపొందించడం, ఈ దళం కార్యకలాపాలు ప్రజలకు తెలియచేయడం, విద్యార్థులను ఆ దళంలో చేరవలసినదిగా ప్రోత్సహించడం, ఆ దళం శిక్షణ కలాపాలను ప్రచారములోకి తేవడం ఈఉత్సవాల యొక్కలక్ష్యాలు.

8వేల మంది సభ్యుల్ని చేర్పించాలనీ వేటపాలెం (గుంటూరు జిల్లా)లో వార్షిక సభలు జరుపాలనీకూడా నిర్ణయించారు. శ్రీ వి. ముకుందరెడ్డి (అధ్యక్షుడు) అధ్యక్షత వహించారు.

పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ప్రాంతీయ భాషల్లో (ఇంగ్లీషుకు బదులు) సమాధానాల వ్రాయరాదన్న ఉస్మానియా విశ్వవిద్యాలయము ఉత్తర్వును నిరసిస్తూ తీర్మానించబడిందికూడా.

వెనుకచిక్కిన దేశాలకు వాణిజ్యాభివృద్ధి సహాయం

సమితి సంఘంలో తీర్మానం ఆమోదం

ఐక్యరాజ్య సమితి, నవం 28
ప్రపంచ వాణిజ్యాభివృద్ధికి వెనుకబడిన దేశాలనుండి ఎగుమతులు పెంచటానికి సిఫార్సు చేసే ఒక తీర్మానాన్ని సమితి జనరల్ అసెంబ్లీ ఆర్థిక ఉపసంఘం ఆమోదించింది.

దీనిపై జరిగిన వోటింగులో ఈ తీర్మానానికి అనుకూలముగా 64 వోట్లు వచ్చినవి. వ్యతిరేకంగా ఎవ్వరూ వోటుచేయలేదు. 15 మంది వోటింగులో పాల్గొనలేదు.

తర్వాత సమితి ప్రత్యేక అభివృద్ధి పెట్టుబడి నిధి (స్పెషల్ యునైటెడ్ నేషన్స్ కాపిటల్ డెవలప్‌మెంటు ఫండు) నిర్మాణానికి ప్రతిపాదించబడిన ఒక తీర్మానంపై చర్చ ప్రారంభమైంది. ఈ తీర్మానాన్ని 44 సభ్య దేశాలు జనరల్ అసెంబ్లీకి ప్రతిపాదించినవి. వచ్చేవారంకూడా ఈ ప్రతిపాదనమీద చర్చ సాగుతుంది.

ప్రపంచ వాణిజ్యాభివృద్ధి గురించి ఆమోదించిన తీర్మానంలో, ప్రపంచ మార్కెట్లను అభివృద్ధి పరచటానికి, వెనుకబడిన దేశాల వాణిజ్యాన్ని అభివృద్ధి చేయటానికి తీసుకోదగు చర్యలను గురించి వచ్చే వేసవిలో జరిగే సమితి ఆర్థిక, సాంఘిక కౌన్సిలును సిఫార్సులు పరిశీలనలు చేయాలని కోరటం జరిగింది.

అంతర్జాతీయ వాణిజ్య వస్తువుల కమిషన్, సమితి ఆర్థిక సాంఘిక కౌన్సిల్ శాఖాలు ప్రాంతీయ కమిషన్లు ప్రస్తుతం ఈ పరిశీలనలు చేస్తున్నవి. ఆర్థికంగా వెనుకబడిన దేశాలు ఎగుమతిచేసే వస్తువుల ధరల్లోనూ పరిమాణాల్లోనూ నిలకడలేని పరిస్థితులకుగల కారణాలను, ఈ ఎగుమతుల్లో ఎదురౌతున్న ఆటంకాలను దర్యాప్తు జరిపించాలనీ, ప్రస్తుతం ఎగుమతి పరిస్థితులను అభివృద్ధి పరచటానికి మార్గాలను పరిశీలించాలని ఈ తీర్మానం ఆర్థిక, సాంఘిక కౌన్సిలును కోరుతున్నది.

అంతర్-ప్రాంతీయ వాణిజ్య కారాన్ని అభివృద్ధి పరచటానికి చర్యలను చేపేసవిలో సమితి సాంఘిక కౌన్సిలుకు ఈ ప్రాంతీయ కమిషన్లు నివేదికలను సమర్పించటానికి ముందు, అన్ని సిఫార్సులమీద ఆ కమిషన్ల కార్య నిర్వాహక కార్యదర్శులకు అంతర్జాతీయ వాణిజ్య వస్తువుల కమీషన్ ఛైయిర్మన్‌కు మధ్య ప్రాథమిక సమాలోచనలు జరుగుతవి.

కమాండింగ్ ఆఫీసర్

థర్డ్ ఆంధ్ర బటాలియన్ (నేషనల్ కేడెట్ కోర్ ఉస్మానియా యూనివర్సిటీ మరియు జియాలజీ శాఖాధ్యక్షులు. తన అమూల్యాభిప్రాయమును ప్రకటించుచున్నారు.

హైదరాబాద్ నివాసులగు డాక్టర్ లుభ్మాన్‌గారు కొత్తకాదు. సంవత్సరాల తరబడి వీరు ప్రజాసేవచేయుచున్నారు. నాకును కంటి అద్దముల అవసరపడి వీరి షోరూం

'జనతా ఆప్టీషియన్'

నిజాంపాహిరోడ్‌కు పోవుటతటస్థించినది. అతడు చాల చక్కని సులభంతమైన షోరూంయొక్క యజమానియే కాక స్వతహా మంచి అనుభవముగల నేత్రవిదు. అందుకు ఏలాంటి సందేహము లేదు. పై కారణాలవల్ల నాకు చాల సంతోషము కలిగినది. దినదినాభివృద్ధి పొందుచున్న వీరికి ఇంకా అధికవిజయము కలుగవలెనని కోరుచున్నాను.

సం॥

తేది 5-3-1957.

రు. 6/- రిస్ట్ వాచీ

15 జువల్సు రిస్టు వాచ్ సైజ్ సిస్టంతో 10 సంవత్సరముల గ్యారంటీ

యివ్వబడినది రు. 6/- లకే లభించును.

పోస్టేజి రు. 1-25 అగును.

నోటు:- సరైన అడ్రసును ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

London Trading Agency,
(G. P.) P. O. A. T. Mill
DELHI.

శార్వరి సం॥ మార్గశిర శు॥ ద్వాదశి ఉ 6-57 ఉత్తరాది వ 3-58 వ వ 11-48 మొ: 1-28 వరకు గా వ 2 5 మొ; 8-4 వరకు (శాలివాహన శకము: 9-9-1882) 1960 నవంబరు 30 బుధవారము

"ఇందొక త్రాడు గఱచి యే నొందంగా గ్రుచ్చి నట్లు యుండెద వీరీ క్రందుకొనుట మానంగ నముందత నది యెడల విడిచి మడువుదజీసెదన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 నవంబరు 30

బుధవారము

రాష్ట్రంలో పరిశ్రమలు

ఇది పారిశ్రామిక యుగం. దేశం సిరిసంపదలతో తులతూగడానికి, ఆర్థిక అభివృద్ధికి వ్యాపసాయికంగానే కాక పారిశ్రామికంగా కూడా ప్రగతిని సాధించవలసి యున్నది. పంచవర్ష ప్రణాళికల ద్వారా అటు కేంద్రం ఇటు రాష్ట్రప్రభుత్వము వివిధ స్కీముల అమలు జరుపుతూ ప్రజాభ్యుదయ సాధనకు కృషిచేస్తున్నవి.

దేశంలో ఒకప్రాంతం బాగా అభివృద్ధిని పుంజుకొని ముందడుగు వేయడం మరొక ప్రాంతం [illegible] పారిశ్రామికాభివృద్ధికి [illegible] కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల లక్ష్యం. సమరీతిగా అభివృద్ధిని సాధించడానికై ఆ యా రాష్ట్రాలలో తగు అవకాశాలు ఉండవలెను. పరిశ్రమల స్థాపనకుగూడ ముడిసరుకురవాణా సౌకర్యాలు, నీరు, విద్యుచ్ఛక్తి మున్నగు సౌకర్యాలు అవసరమై ఉంటాయి. ఈ వివిధ హంగులు ఉన్నప్పుడే తగు పరిశ్రమలు ఏర్పరచడానికి అవకాశం ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రం. వ్యాపసాయికంగానే కాక పారిశ్రామికంగా గూడ అభివృద్ధిని గడించుకోవలసి ఉన్నది. వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు పరిశ్రమలను గూడా తగినన్ని నెలకొల్పుకొనవలెను. రాష్ట్రప్రభుత్వం ప్రయివేటుపార్టీలకు పరిశ్రమల స్థాపనకై తగు సౌకర్యాలను కల్పించడానికి పలసిన సహాయాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఈ అంశమును పలుమారులు రాష్ట్రప్రభుత్వం స్పష్టం చేసినది. ప్రథమ, ద్వితీయ ప్రణాళికలలో కేంద్రం తరఫున ఒక పరిశ్రమగూడ మన రాష్ట్రంలో ఏర్పరచబడలేదు. పారిశ్రామికాభివృద్ధికి ఆరంభించినంతగా సహాయం అభించలేదు. ఇప్పుడున్న పరిశ్రమల విస్తరణతోపాటు కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రయివేటు సర్కారు గాని, ప్రభుత్వము గాని ముందుకు రావలెను. అప్పుడే ప్రియోన్ముఖంగా అడుగు వేసిన వారమవుతాం.

కొన్నాళ్ళక్రితం క్రొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనగూర్చి పత్రికలలో అధికంగా ప్రచారం సాగినది; పలు ప్రకటనలు చేయబడినవి. విశాఖపట్టణంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకై మరొక ప్రతిపాదన వచ్చినదనీ, దాని దృష్ట్యా కొత్తగూడెం ఫ్యాక్టరీ విషయమై రాష్ట్రప్రభుత్వం పునరాలోచనకు దిగినదనీ తెలుస్తున్నది. ఈ విధంగా యీ ప్రతిపాదన వెనుకబడినటుల స్పష్టమగుచున్నది.

రు. 50 కోట్ల విలువతో భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరిని దక్షిణాదిన స్థాపించేందుకై కేంద్రం స్థల నిర్దేశంకొరకు ఒక కమిటీనినియమించినది. ఆకమిటీ ఆంధ్ర రాజధాని నగరానికివచ్చి ఇక్కడికి 15 మైళ్ల సమీపంలో గల లింగంపల్లి ప్రాంతాన్ని పరిశీలించినది. ఈ స్థలం ఫ్యాక్టరీ స్థాపనకు అనుకూలముగానేఉన్నదని కమిటీ సభ్యులు రాష్ట్రాధికారులకు తమ అభిప్రాయాన్ని తెలిపినట్లువెల్లడిఅయినది. రాష్ట్రప్రభుత్వంగూడా ఈ కర్మాగార స్థాపనకు అవసరమైనసదుపాయాలను కల్పించగలనని హామీ ఇచ్చినది.

ఉత్తరాదిన భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం భోపాల్‌లో కలదు. ఆంధ్రప్రదేశ్‌లో ఇట్టి కర్మాగారాన్ని స్థాపింపచేయుటకై రాష్ట్రప్రభుత్వం గట్టి కృషిచేయవలెను. ఈఫ్యాక్టరీని తమరాష్ట్రాలలో స్థాపింపచేయవలెనని పొరుగు రాష్ట్రాలయిన మైసూర్, మద్రాసులు పోటీతగులుతున్నాయి. ఈపొరుగురాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ కన్నా పారిశ్రామికంగా మిన్నగా ఉన్నవే. అక్కడ టెలిఫోన్ ఫ్యాక్టరీ, రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, హిందుస్థాన్ విమానకర్మాగారం ఇంకా వివిధ పరిశ్రమలు పెక్కుకలవు. కేంద్రానికి మనవాదనను నచ్చచెప్పి ఈఫ్యాక్టరీమనకులభించేటట్లుగా [illegible] వలసిన బాధ్యత [illegible] ఆంధ్ర [illegible] సభ్యులు [illegible] మనసాధించేఅభివృద్ధిరాకెట్లు స్ఫుత్నిక్‌లవేగంతో పోతున్నట్టు భ్రమకలుగక మానదు. యథార్థ స్థితిమాత్రం అందుకు వేరుగా ఉంటుంది. కేవలం ప్రచారంతో సంతృప్తి చెందక అదేస్థాయిలో అభివృద్ధిని సాధించడం అవసరం.

ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గు ఇనుపరాయి లాంటి ఖనిజములు కలవు. ఇంకా వివిధ ఖనిజములు కనుగొని వెలికి తీయవలసి ఉన్నది. నీరు, విద్యుచ్ఛక్తి సరఫరా ఇతర సౌకర్యాల కల్పనకు రాష్ట్రప్రభుత్వం సిద్ధంగానే ఉన్నది. ఒక్క భారీపరిశ్రమలే కాక ఇతరస్థాయికి చెందిన పరిశ్రమలను ఏర్పరచుకొనడం లభించే సహజసంపదలను అవకాశాలను వినియోగించుకొనడం పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారుల కర్తవ్యము. ప్రభుత్వము గూడా స్వయంగా కొన్నిపరిశ్రమలను స్థాపించడంలో ముందుకు రావలెను.

గురజాడ అప్పారాయ శతాబ్ద్యుత్సవాలు

వచ్చేయేడు జరిపించడానికి ప్రయత్నాలు

హైదరాబాద్, నవంబరు 28
స్వర్గీయ గురజాడ అప్పారాయ శతాబ్ద్యుత్సవాన్ని 1961 నవంబరు 21న రాష్ట్ర వ్యాప్తంగా జరుపడానికి ఉద్దేశించి 27 వ తేదీ ఆదివారం నాడు ఒక సారధ్య సంఘం ఏర్పాటైంది. "మంజరీమధురీయం" రచనతో ఆరంభమైన తెలుగు నాటకముల శతాబ్ద్యుత్సవ దిన సందర్భంగా స్థానికంగా జరిగిన నాటక సాహిత్యాభిజ్ఞుల సమావేశంలో యీసంఘం ఏర్పాటు కావించబడింది. దానికి శ్రీ మామిడిపూడి ఆనందం (ఎ. ఎల్. సి.) కన్వీనరుగా నియమింపబడ్డారు. గురజాడ శతాబ్ద్యుత్సవ నిర్వహణకై రాష్ట్ర సంగీత నాటక అకాడమీ, రాష్ట్ర సాహిత్య అకాడమీ, కేంద్ర అకాడమీ, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సహాయం పొందడానికి గూడా యీ సారధ్య సంఘం కృషి చేస్తుంది.

1961-62 లో విస్తృత సాంకేతిక సహాయం

సమితి ఆర్థిక, సాంఘిక సంఘం ఆలోచన

న్యూయార్కు, నవంబరు 28
సమితి ఆర్థిక, సాంఘిక సమితి తాలూకు సాంకేతిక సహాయ సంఘం 119 దేశాలూ ప్రదేశాల్లో 7 కోట్ల 88 లక్షల డాలర్ల రెండు సంవత్సరాల సాంకేతిక సహాయ విస్తృత కార్యక్రమాన్ని గురించి యోచిస్తున్నది. ఇంత భారీ ఎత్తున ఇంతకు ముందెన్నడు ఏ సహాయ కార్యక్రమం సిఫార్సు చేయబడలేదు. ఆసంఘంలో 24 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నవి.

1961 లో 4 కోట్ల 18 లక్షల డాలర్లని అంచనా వేయబడిన ఐచ్ఛిక విరాళాల మూలముగా ఆకార్యక్రమం తలపెట్టబడింది. 1960 విరాళాలకంటే సుమారు 7 కోట్ల 80 లక్షల డాలర్లకు పైగా విరాళాలు వచ్చినవి. 1962 నిధికి సంబంధించిన వాగ్దానాలు వచ్చే ఏడాది జరుగుతవి.

రెండు సంవత్సరాల కార్యక్రమానికి సంబంధించిన సిఫార్సులుగల సాంకేతిక సహాయ సమితి నివేదికపై ఆసంఘం బుధవారంనుంచి సమాలోచనలు జరుపుతున్నది. 1961-62 లో ఆకార్యక్రమాన్ని ఎలా ఆచరణలో పెట్టవలసిందీ ఆసంఘం తుది నిర్ణయంగా సమితి జనరల్ అసెంబ్లీకి తెలియజేస్తుంది.

సాంకేతిక సహాయము సమితి అధ్యక్షుడు శ్రీ డేవిడ్ ఓవెన్ ఆ సిఫార్సులను సంఘానికి తెలియజేశారు. ఆఫ్రికాకు సిఫార్సు చేయబడినదిఈఏడాది జరిగిన నిర్దిష్ట అభివృద్ధికి గీటురాయి అని ఆయన తెలియజేశారు. ఆఫ్రికాకు చెందే సహాయాలవంతు 1961-62 లో ఖర్చుపెట్టే మొత్తంలో సుమారు 29 శాతం ఉంటుందని కూడా అన్నారు.

అన్ని ఆఫ్రికన్ దేశాలు,ప్రదేశాలకు 1960 లోని సహాయం 44 లక్షల డాలర్లని అంచనా వేయబడిందనీ,ఆఫ్రికన్ ప్రాంతానికి 1961-62 లో చేద్దామనుకున్న సహాయ కార్యక్రమాలమొత్తం 211 లక్షల డాలర్లనీ, అంటే సగటున ఏడాదికి కోటి డాలర్లు పడిందనీ శ్రీ ఓవెన్ అన్నారు అంటే 130 శాతం పెరుగుదల అన్నమాట.

ముఖ్యంగా ఈ పెరుగుదల 1960లో స్వాతంత్ర్యం పొందిన (కాంగో-లియొపాల్డువిల్లి దేశం మినహా 16 ఆఫ్రికన్ [illegible] ఆటో [illegible] మ.

1960-62 లో 16 కొత్త ఆఫ్రికన్ రాజ్యాలకు సిఫార్సు చేసిన కార్యక్రమాలక్రింద 93 లక్షల డాలర్లు ఖర్చు అవుతుందనీ అంటే ఏడాదికి 46 లక్షల 50 వేల డాలర్ల చొప్పున పడిందనీ, ప్రస్తుత వ్యయం కంటే ఇంచుమించు రెట్లనీ శ్రీ ఓవెన్ వెల్లడించారు.

త్వరలో స్వాతంత్ర్యం పొందనున్న 4 ఆఫ్రికన్ రాజ్యాలు రూండా-ఉరుండీ, సిశ్రాలియోనీ, టాంగనికా, దక్షిణ కామరూన్స్‌లో 1961-62 లో 21 లక్షల డాలర్లు వెచ్చిద్దామనుకొన్నారు.

ఆఫ్రికాకు కేటాయించబడిన సహాయం-కొరవ అధికమయినందున ఇతర దేశాలకు జరగవలసిన సహాయం తగ్గదని శ్రీ ఓవెన్ అన్నారు. యథార్థానికి కొన్ని దేశాలకు చాలా ఎక్కువ సహాయం చేకూరుతుంది. సైప్రస్‌లో ఈకార్యక్రమం 1960 లోని 3,15,670 డాలర్ల (నికరం) నుంచి 1961-62 లో 1,76,916 డాలర్లు (మొత్తము) కు పెరుగుతుంది. ఇదే విధంగా పశ్చిమ ఇండియా దీవులకు, 1,50,420 డాలర్లు (నికరం) నుంచి 5,00,794 డాలర్లు (మొత్తం)కు పెరుగుతుంది.

ఆసియాలో మలయా, సింగపూర్, లావోస్, కాంబోడియా, వియత్నాంలకు జరిగే సహాయం అధికమవుతుంది. లాటిన్ అమెరికాలో క్యూబాకుఇలా సహాయం పెంచాలనీ సిఫార్సుచేశారు.

సాంకేతిక సహాయ సమితి నివేదికలో ఆ రెండేళ్ళ కార్యక్రమములో 5,304 మంది నిపుణుల వినియోగానికి అవకాశం కల్పించబడింది.1960 కంటే సుమారు 300 మందికి పైగా ఎక్కువ సిఫార్సు చేయబడిన ఫెలోషిప్పుల సంఖ్య 1961 లో 2/12 మందికి 1962 లో చాలా పెరిగింది.

విద్యా విషయక అవసరాల పరిశీలన, శిక్షణ సంస్థలు, అంటువ్యాధులు, ఇతర రోగాల నిర్మూలన, రహదారి సౌకర్యాలు మొదలైన రంగాల్లో ఆఫ్రికన్ దేశాలు చెరిటరీల్లోఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించటం పట్ల అనేదికలో ఎక్కువ శ్రద్ధానక్తులు చూపబడినది.

చీరాల, పేరాల పద్మశాలి మండలి సాపన

హైద్రాబాదు నవంబరు 28
ది 16-11-60 ఉ యం గం. 8-30 లకు చీరాల, పేరాల పద్మశాలి యువకులు శ్రీ పి. సురేంద్రరావుగారి గృహమందు శ్రీ పి. జె. రావు బి.ఎ. గారి అధ్యక్షతన సమావేశమై శ్రీ చీరాల, పేరాల యువక మండల స్థాపించిరి.

కృష్ణా, గోదావరీ నదీజలాల పంపిణీ

వివాదపరిష్కారానికి "మరికొన్ని" చర్యల్ని తీసుకొనే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తుందట

న్యూఢిల్లీ, నవం 28
నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథి నేడు లోకసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా జవాబిస్తూ ఆయా రాష్ట్రాల మధ్య గోదావరీ, కృష్ణానదీ జలాల్ని పంపిణీ చేయడములో ఉత్పన్నమైన సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన యితరచర్యల్ని గురించి భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు.

నవంబరు 26,27లలో న్యూఢిల్లీలో జరిగిన అంతరరాష్ట్రీయ సమావేశం విఫలమవడం గురించికూడ ఉపమంత్రి వివరించారు.

"సంస్థల స్థాపనచే ఉద్దేశము నెరవేరదు"

సంకల్ప సిద్ధికై కృషి చేయాలని మంత్రి శ్రీ మందుముల హితవు

హైద్రాబాద్, నవం 28
మైత్రికి బదులు ద్వేషము వ్యాపిస్తున్న నేటి రోజుల్లో సంస్థల స్థాపన కన్న నిర్వహణ శక్తి, దీక్ష ముఖ్యమని; అవి లేకున్న సంస్థ స్థాపనోద్దేశము ఫలించుట అరుదుని నిన్న సాయంత్రం ఐ. ఎమ్. ఏ. హాల్‌లో విజ్ఞాన కళా కేంద్రమును ప్రారంభిస్తూ ఆంధ్ర ప్రదేశ్ గృహమంత్రి శ్రీ మందుముల నరసింగరావు అన్నారు.

స్వార్థము అతిశయించి సన్మార్గమే అగుపించని నేటి రోజుల్లో అగుపించినా దారి చూపువారు లేరని; ధర్మసంస్థాపనార్థం గౌతముడు, గాంధీ వంటి మహాత్ములు జన్మిస్తారని కలలు గంటి మనమే ధర్మ స్థాపనకు దీక్ష వహించాలని: నీతి, నియమము, నిష్ఠ, నిజాయితీ మృగ్యమైన నేడు [illegible] కేంద్రమువంటి సమైన సంబంధాలు [illegible] మాదిరిగా [illegible] సినను లాభములేక [illegible] ప్రదేశ్ [illegible] ప్రతిజీవి గిట్టుట అవ్వదనీ, [illegible] లేని జీవి వశములయ్యమని, కనుక [illegible] ముఖ్యమని తెలిపారు.

"శారీరక సుఖాలను త్యజించి తమ సంకల్పమును నెర వేర్చుటయందు ఏకాగ్రత కలిగియుండు వారే మహాత్ములు. ఏకాగ్రత అనునది ఒక విధమైన పిచ్చి. అట్టి పిచ్చి లేకున్న మనమేపనియూ చేయలేము. ఏకాగ్రత ఒకరి పోత్సాహం వల్ల కాక సహజంగా మనలో కలగాలి రాజులు మొదలైన ధనికులు సన్మానించకున్న కళాభివృద్ధి జరుగదను వాదం సత్యవాదం కాదు. కళాదీక్షా వరులకు కళాభివృద్ధి ముఖ్యంగాని సన్మానం కాదు." అని శ్రీ నరసరాజు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి శ్రీ భీమశంకరం అధ్యక్షతన శాస్త్రనగరంలో నెలకొల్పబడిన విజ్ఞాన కళా కేంద్రము దేశ ప్రజలందరి అభిమానాలను చూరగొనగలదని తాను ఆశిస్తున్నట్లు శ్రీ రాజు తెలిపారు.

మనము సుఖంగా జీవితము గడపుటకు కావలసిన జ్ఞానము కళ అని అది మనకు తన్మయత్వం కలిగించి ఆనంద స్వరూపాన్నిస్తుందని, అట్టి ఆనంద స్వరూపాన్ని అందరికీ ప్రసాదించ నుద్దేశించిన పైసంస్థ దిన దినాభివృద్ధి చెందాలని శ్రీ పాటిబండ మాధవశర్మ కాంక్షించారు. అంతకు ముందు శ్రీ శ్రీనివాసాచారి, శ్రీ ఆనందం గూడ ఉపన్యసించారు.

సభానంతరం యేర్పాటు చేయబడిన వినోద కార్యక్రమాలలో శ్రీమతి ఎన్. సి. హేమలత తదితరులే ప్రదర్శింపబడిన భరతనాట్యం, యితర నృత్యాలు ఉన్నాయి.

సదరు మండలి అధ్యక్షులుగా శ్రీ పడవల చెన్నకేశవులు ఉపాధ్యక్షులుగా శ్రీ వి. రోశయ్య, కార్యదర్శిగా శ్రీ వెంకెం సురేంద్రరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ మతి పి. రాజ్యలక్ష్మీదేవి గార్లను, శ్రీ బి. యల్లమంద, శ్రీ డి. రంగనాయకులు, శ్రీ జి. చంద్రశేఖరరావు, శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీ జి. రాధాకృష్ణమూర్తి గార్లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనడమైనది.

4-12-60న హైద్రాబాదు కేంద్రి చేనెత సహకార సంఘాధ్యక్షులు శ్రీ విఠల్ రావు పవార్ గార్కి సన్మానము జరుపుటకు ఏకగ్రీవముగా తీర్మానించడమైనది.

"ఖాదీ కార్య కలాపాలు"

స్టేట్ బోర్డు ద్వారా అమలు జరిపించాలని శ్రీ లక్ష్మణ్ బాపూజీ

హైద్రాబాద్, నవంబరు 28
రాష్ట్ర కుటీర, ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ యీ నెల 19 నుండి 21 వరకు జైపూర్‌లో జరిగిన ఖాదీ-గ్రామ పరిశ్రమల సదస్సుకు హాజరైనారు.

ఈ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ లక్ష్మణ్ బాపూజీ, ఖాదీ కమిషన్ యొక్క కార్యకలాపాలను ఆంధ్ర ప్రాంతానికి కూడా వ్యాపింప జేయాలని అభ్యర్థించారు.

ఖాదీ కమిషన్ ద్వారా కంటే గ్రాంట్లను స్టేట్ బోర్డుల ద్వారా గ్రామీణ ఖాదీ పరిశ్రమ సంస్థలకు సహాయం చేయవచ్చునన్నారు.

ఖాదీ కమిషన్ ఏర్పడిన తరువాత ఖాదీ పరిశ్రమ బహుళవ్యాపితమైందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య వికేంద్రీకరణానంతరం గ్రామీణ, ఖాదీ పరిశ్రమ స్కీములను స్టేట్ బోర్డు సమితుల ద్వారాను, పరిషత్తుల ద్వారాను అమలు జరుపవచ్చునని శ్రీ లక్ష్మణ్ బాపూజీ అన్నారు.

లంచం తీసుకుంటూ ఉండగా మున్సిపల్ ఉద్యోగుల పట్టుబడి

హైద్రాబాదు. నవం 28
లంచం తీసుకుంటుండగా మున్సిపల్ కార్పొరేషను ఉద్యోగులు ఖైరతాబాద్, పశాసింగ్ టాక్స్ ఇన్స్పెక్టర్, వలియొద్దీన్ బిల్ కలక్టర్ మాఖూత్‌పూరాలో నిన్న సి. ఐ. డి. పోలీసులచే అరెస్టు చేయబడినారు.

మాఖూత్‌పూరాలో పేక్ అహమ్మద్ అనే ఇంటియజమానిని వీరు [illegible] విధంగా [illegible] శాఖకు చెందిన [illegible] ప్రసాద్ డి. వి. పి. ఉమాశంకర్ జి. వి. ఎస్. మూర్తి ఇన్సుపెక్టర్సు వీరు నూరు రూపాయల లంచం తీసుకుంటూండగా పట్టుకున్నారు.

వీరు తర్వాత బెయిలుపై విడుదల చేయబడినారు.

జాతీయ సేవాస్కీము

అఖిలభారత విద్యార్థి పరిషత్తు వ్యతిరేకత

జబల్‌పూర్, నవంబర్ 28
యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ సి. డి. దేశ్‌ముఖ్ ప్రతిపాదించిన జాతీయ సేవాస్కీము వ్యతిరేకిస్తూ అఖిలభారతీయ విద్యార్థి పరిషత్తు ఒక తీర్మానాన్ని ఆమోదించినది. ఈస్కీమువల్ల ఒక సంవత్సరం విద్యార్థ్యయనానికు అంతరాయం ఏర్పడి యూనివర్సిటీల స్థాయి దెబ్బతినగలదని ఈపరిషత్ అభిప్రాయమై ఉన్నది.

రాష్ట్రంలో అవినీతి నిరోధక బ్యూరో

నెలరోజులలో పని ప్రారంభిస్తుందట: బొంబాయి పద్ధతిలో నెలకొల్పాలని నిర్ణయం

హైద్రాబాద్, నవం 28
ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడిక్కడ సమావేశమై మహారాష్ట్రములో ఉన్న విధంగా అవినీతి నిరోధక బ్యూరోను నెలకొల్పాలని నిర్ణయించింది. ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం కిందనుండే ఈబ్యూరో నెలరోజులలో పని చేయడం ప్రారంభిస్తుంది. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ హోదాలోని ఒక డైరెక్టరుక్రింద అది ఉంటుంది. జిల్లాలలో కూడ కార్యాలయాలు ఉంటాయి.

ప్రభుత్వోద్యోగులపైగల అవినీతి నేరాలన్నిటినీ —ఇంతవరకు పోలీస్ ఎక్స్ శాఖ దర్యాప్తుచేసినవి— బ్యూరో చేపడుతుంది.

ఈబ్యూరో ప్రజల నుండి కూడా ఫిర్యాదులన్ని స్వీకరిస్తుందని ప్రధాన కార్యదర్శి శ్రీ పాయ్ విలేకరులకు తెప్పారు. ఇంతకుముందు ఒక శాఖ ఫిర్యాదులు వచ్చినప్పుడే ఎక్సైజ్ శాఖ అవినీతిపై దర్యాప్తు జరిపేది.

పోలీసేతర ఆఫీసర్లు దర్యాప్తులో పాల్గొంటారు. ప్రభుత్వ సర్వీసులలో అవినీతి ఫిర్యాదులకు సంబంధించినంత వరకు ఎక్స్- ప్రాంచి పనిని బ్యూరో స్వీకరిస్తుంది.

అవినీతి నిరోధక బ్యూరోను నెలకొల్పడానికి పథకాన్ని రూపొందించిన శ్రీ ఎస్. విజయ రంగం నాయుడు బ్యూరోకు ప్రథమ డైరెక్టర్ గా ఉంటారు.

నవభారత వాచనాలయం

హైద్రాబాద్, నవం 28
నవభారత వాచనాలయం(అమీర్‌పేట) తృతీయ వార్షికోత్సవం నిన్న జరిగింది.

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సేవా సలహా సంఘాధ్యక్షురాలు శ్రీ ఎ. శ్యామలాదేవి అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. జి. నరేందర్ నాయుడు సభికులకు స్వాగతమిచ్చారు. కార్యదర్శి శ్రీ పి. [illegible] గెలుపొందిన [illegible] బహుమతులు పంచబడినవి. ఆ తరువాత నవ్యాంధ్ర నాట్యమండలివే "నటన" అనే రెండంకాల నాటకం కొన్ననృత్యాలు ప్రదర్శించ బడినవి.

పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పడిన చాలదు

బాగాపని చేయాలని మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్

హైద్రాబాద్, నవం 28
రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ వరంగల్ జిల్లాలోని కొన్ని స్థలాల ఈమధ్య పరిశీలించారు. మహబూబాబాద్‌లో గిత పారిశ్రామికుల మహాసభకు ప్రారంభోత్సవము చేశారు.

ఈసంవత్సరం 500 గీతపారిశ్రామిక సహకార సంఘాలను యేర్పరచాలని లక్ష్యం నిర్ణయించుకోబడగా 600 సహకార సంఘాలు ఏర్పరచబడినవని ఒకే తడవ అన్ని స్థలాలలో సంఘాలనేర్పరచడం చాలదని బాగా పనిజరగాలని మంత్రిగారన్నారు.

మూడవ ప్రణాళికలో అఖిల భారత ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు ఆంధ్రప్రదేశ్‌కు రు. 7 కోట్లకు పైగా అలాట్ చేయనున్నదని వచ్చేఏప్రిల్ లో లఘుపరిశ్రమల కార్పొరేషన్ కూడా రిజిస్టరు చేయబడగలదని శ్రీ కొండా లక్ష్మణ్ వెల్లడి చేశారు.

మూడవప్రణాళికలో రు. 64లక్షల పారిశ్రామిక ఎస్టేట్లకై కేటాయించబడుతున్నవని తెలిపారు.

గర్రెపల్లి గ్రామానికి విద్యుచ్ఛక్తి

హైద్రాబాద్, నవం 28
శ్రీ యస్. వి. జగన్నాథం ఎమ్. ఎల్. సి. గారి నాయకత్వంలో జి. రంగారావు సర్పంచ్, వెనుకబడిన తరగతుల సంఘ కార్యకర్త కే. నారాయణగారు గౌ॥ ముఖ్యమంత్రి గారిని కలసుకొని సుల్తానాబాద్ తాలూకా గర్రెపల్లి గ్రామమునకు విద్యుచ్ఛక్తి మంజూరి ఇచ్చారు.

మౌరిటానియాకు స్వాతంత్ర్యం

ఫ్రెంచివారితో సహకరించి పనిచేయగలమని ప్రెసిడెంటు నాక్తర్‌డాడా ప్రకటన

నౌక్‌చాట్, నవం 28
జాతీయశాసనసభ అర్ధరాత్రి సమావేశంలో నేడు ప్రధాని నాక్తర్ జౌజ్జు డాడా ఫ్రెంచి పాలననుండి మౌరిటానియాకుస్వాతంత్ర్యము ప్రకటించారు.

ఆఫ్రికాలో-ముఖ్యంగా అల్జీరియాలో- జరుగుతున్న సమరాలకు స్వస్తి చెప్పడానికి ఫ్రాన్స్-మౌరిటానియా సహకారాన్ని పెంపొందించడానికి కృషి జరగగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

1959 రిఫరెండంలో ఫ్రెంచి ఆఫ్రికా కాలనీలకు అవకాశమిచ్చి తమ భవిష్యత్తును నిర్ణయించుకొనే అధికారమిచ్చిన ప్రెసిడెంట్ డిగాలికి డాడా జోహార్లు అర్పించారు. ఫ్రాన్సుతో స్నేహాన్ని నిలుపుకుంటూనే ఆఫ్రికా ప్రజలు స్వాతంత్ర్యాన్ని పొందడానికి డిగాలి అనుమతిస్తున్నాడన్నారు.

మౌరిటానియా అందరు ప్రజలతో సహకరించి యితర ఆఫ్రికాదేశాలతో సంబంధాల్ని బలపరుచుకోవాలని వాంఛిస్తున్నదని డాడా అన్నారు.

ఘానా, మాలీలకు ఒకే పార్లమెంట్

ఉభయదేశాల అధ్యక్షులమధ్య ఒప్పందం కుదిరినట్లు డా॥ ఎన్‌క్రూమా ప్రకటన

అగ్రా, నవంబరు 28
మాల

డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి 81వ జన్మదినోత్సవము

బందరు, నవం 28

24 తేదీ సాయంత్రం 6 గంటలకు ఆంధ్రకేసరి వోలులో శ్రీ వెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షత క్రింద బహిరంగసభ జరిగెను.

అధ్యక్షులు డాక్టరుగారు ఆంధ్ర దేశంలో పుట్టడం మహాపాపమనియు, వీరు ఏ ఇతర రాష్ట్రాలలోనైనా జన్మిస్తే వారు కాంగ్రెసుకు, భారత దేశానికి గావించిన సేవకు ప్రజలు కాంగ్రెసు నాయకులు డాక్టరుగారిని బ్రహ్మరథముపట్టియుండెడివారనియు మన ఆంధ్ర కాంగ్రెసు నాయకులు, కాంగ్రెసు అధిష్ఠానవర్గము వారు డాక్టరుగారిని ఎంతవరకు ఉపయోగించుకోవాలో అంతవరకు ఉపయోగించుకొని స్వరాజ్యము మహాత్మా గాంధీ తెచ్చిపెట్టిన తరువాత అటు కాంగ్రెసు నాయకులు ఇటు ఆంధ్ర కాంగ్రెసు నాయకులు డాక్టరుగారిని కాంగ్రెసు మీటింగులకు ఆహ్వానించడముగాని లేక వారి సలహాలనుగాని పుచ్చుకోవడం పూర్తిగా మానివేశారనియు చెప్పుతూ డాక్టరుగారి జీవిత చరిత్ర క్లుప్తముగా చెప్పిరి.

శ్రీయుతులు చిట్టా జాలకృష్ణ శాస్త్రి, కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడు, డాక్టరు పి. యస్. చలపతి రావు, కవి శ్రీరాం వీరబ్రహ్మం ఆదివిష్ణు, విన్నకోట వెంకటేశ్వరరావు గార్లు డాక్టరుగారు భారత దేశానికి, కాంగ్రెసుకు చేసిన సేవను ప్రశంసిస్తూ ఉపన్యసించిరి. మధుర కవి చిత్రపు హనుమంతరావు, కవికోకిల కృత్తివెంట వెంకటేశ్వర్రావు, చిట్టా రామకృష్ణారావుగార్లు డాక్టరుగారు గావించిన సేవను ప్రశంసిస్తూ వారు వ్రాసిన పద్యములను చదివి అందరిని ఆనందింపచేసిరి.

విన్నకోట వెంకటేశ్వర్రావుగారు పట్టాభి మెమోరియల్ కమిటీవారిని సంవత్సరము క్రిందట ప్రాయుచేసిన తీర్మానము అమలులోపెట్టి వెంటనే డాక్టరుగారి పేరట స్మారకచిహ్నము ఒకటి ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించబడిన తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదించబడెను. స్థానిక కాంగ్రెసు వాయకులు ఎవరు యీమీటింగుకు రాలేదు. శ్రీ చిట్టూరి వెంకట సుబ్బారావు గారి వందనసమర్పణతోసభముగిసెను.

(స్వ. వి.)

కాంగోలో సమితి ఖర్చులకు డబ్బు కొరత

అన్ని దేశాలు సహకరించాలని విజ్ఞప్తి

ఐక్యరాజ్య సమితి. నవం 28

ప్రస్తుతం ఐక్యరాజ్యసమితికి ఏర్పడిన డబ్బు కొరతలో కొంత భరించటానికి అమెరికా తన సంసిద్ధత తెలిపింది. ప్రపంచశాంతి దృష్ట్యా ఇతర సభ్య దేశాలుకూడా అట్లనే సహకరించగలవన్న ఆశాభావం కూడా వ్యక్తం చేసింది.

సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ షెల్డు సమితి ఖర్చులకు సరిపోయే డబ్బు లేదని హెచ్చరిక చేశారు. ప్రస్తుతం కాంగోలో నెలకు కోటి డాలర్ల లెక్కన ఖర్చు అవుతున్నదనీ, ఉన్నడబ్బు ఇందుకు చాలదని కార్యదర్శి చెప్పారు.

దీనిపై అమెరికన్ ప్రతినిధి ఒకరు ఇట్లా ప్రకటన చేశారు:

"సమితి అసాధారణమైన డబ్బు కొరతను ఎదుర్కొంటున్నదని స్పష్టమైంది. ముఖ్యంగా కాంగోలో జరిగే ఖర్చులే ఇందుకు కారణం. సమితి సభ్యదేశాలన్నీ-అన్ని దేశాలు-ప్రపంచ శాంతిదృష్ట్యా సహకరిస్తేనే ఈ పరిస్థితికి తట్టుకోవటం సాధ్యమవుతుంది. ఈ విషయంలో మా ఎంతమేము ఇవ్వటానికి సిద్ధంగాఉన్నాము. సమితి కార్యక్రమాలన్నిటికీ గతంలో సమృద్ధిగా విరాళాలివ్వటంద్వారాను, కాంగోలో సమితి కార్యకలాపాలకు మొదటినుంచి ఇవ్వటం ద్వారాను మా యీ సంసిద్ధత ఎప్పుడూ స్పష్టంగానే ఉంటున్నది."

కాంగోలో సమితి ఖర్చులకు 10 కోట్ల డాలర్లు నిధి కావాలని సభ్య దేశాలకు విజ్ఞప్తి జరగగా దానికి ఇప్పటికి కోటి 25 లక్షలు డాలర్లు మాత్రమే వసూలయింది. అందులో 50 లక్షల డాలర్లు అమెరికా, 30 లక్షలు బ్రిటన్, 10 లక్షలు కెనడా ఇచ్చినవి.

జనగామలో లేబర్ కాలనీ

జనగామ. నవంబరు 28

జనగామ స్థానిక లేబర్ యూనియన్ వారు యిండ్లులేని బీద కార్మికులకు గృహ వసతికై భూమి యిప్పించ వలసినదిగా స్థానిక తహశీలుదారు గారికి లోగా దరఖాస్తు పెట్టుకొని యుండిరి. దానిపై శ్రీ తహశీలుదారు గారు వారి విన్నపమాలించి ప్రస్తుతంలో 6 ఎకరముల భూమి బంచెరాయిలో లేబర్ కాలనీ కొరకై కేటాయించి రెవెన్యూ అధికారులకు ఆదేశమివ్వగా 17-11-60వ తేదీన రెవెన్యూఇన్స్పెక్టర్ గారున్ను మరియు పట్వారిగార్లు లేబర్ యూనియన్ వారిని తీసుకొని వెళ్ళి బంచెరాయి భూమిలో 6ఎకరాల భూమిని కొలతలు చేసి హద్దురాళ్ళు పాతించినారు. ఈ లేబర్ కాలనీ కొరకై లోగా కార్మిక శాఖా మాత్యులు శ్రీ యస్. రామచంద్రారెడ్డి గారికి ఒక మెమోరాండం సమర్పింపబడియుండెను. అప్పుడు వారు బీదలయిండ్లకుభూవసతి కల్పించవలసినదిగా శ్రీ సబ్ కలెక్టర్ తహశీలుదారుగార్లకు ఆదేశమిచ్చి యుండిరి.

మిగత ఇండ్లులేని వారికి గూడా కొంత భూమి ఇప్పించ వలెనని కార్మిక సంఘ కార్యదర్శి కోరుతున్నారు.

క్యూబా అధ్యక్షుడు కాస్ట్రో సభలో బాంబు ప్రేలుళ్ళు

హవానా, నవం 28

క్యూబా ప్రధాని డా॥ కాస్ట్రో నిన్న యిక్కడ విశ్వవిద్యాలయ విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తుండగా రెండు బాంబులు ప్రేలినవి. అమెరికావారే యిందుకు బాధ్యులని పేర్కొనబడుతున్నది.

మొదటి ప్రేలుడును డా॥ కాస్ట్రో నిర్లక్ష్యం చేశారు. కాస్త్రో రెండో ప్రేలుడు వినవడగానే ప్రసంగాన్ని ఆపి యీ బాంబుల్ని బీద ప్రజలు అక్కడ పెట్టలేదనీ, మాతృదేశం రక్తమయం కావాలనుకొనే అమెరికాస్థేషణంట్లలా చేశారనీ అయనన్నారు.

మెట్టుపల్లి తాలూకా వెనుకబడ్డ తరగతుల సమావేశము

మెట్టుపల్లి, నవం 28

శ్రీ పూదరి ఆంజనేయ గృహ ఆవరణలో శ్రీ బి. రాములుగారు జిల్లా వెనుకబడ్డ తరగతుల సంఘ అధ్యక్షుల అధ్యక్షతన తాలూకా వెనుకబడ్డ తరగతుల సమావేశము ఈ మధ్య జరుపబడెను. తాలూకా వలుపార్శ్వాల నుండి సుమారు ఒక వెయ్యి ప్రతినిధులు సమావేశములో పాల్గొనిరి. శ్రీ టి. లింగయ్య తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు తాలూకా వెనుకబడ్డ జాతుల స్థితిగతులను వివరించి తగు సౌకర్యములను కలిగించవలయునని తెల్పిరి.

శ్రీ జోగయ్య గౌడ సంఘం జగిత్యాల మాట్లాడుచు వెనుకబడ్డజాతులు ఐకమత్యముతో కలిసి అభివృద్ధి పొందే అవకాశాలు తప్పక పొంది అవాదినుండి అనుభవించే కష్టాల నుండి దూరము కావలయునని తెల్పిరి.

ఉన్ని సంఘ కార్యదర్శి వెనుకబడ్డ జాతులను గురించి మాట్లాడుచు విద్య వలన కలిగే యోగ్యత మరియు వినయము మున్నగు విషయములను తెల్పుతు తప్పకుండా విద్య ప్రతిమానవుని కవసరమని బోధించిరి. మన మందరము తప్పకుండా విద్యనభ్యసింపవలయునని. మన మన వృత్తులను అభివృద్ధి చేసుకోవలయునని, మనలో చీలికలుతెచ్చి ఐక్యతను భంగపరచే శక్తులకు లోబడకుండా జాగ్రత్తతో మెదలవలయునని వివరించుచు, ఐక్యతలో ఉన్నటువంటి శక్తిని సవివరంగా తెల్పిరి.

అధ్యక్షులవారు మాట్లాడుచు వెనుకబడ్డ జాతులవారు తమ తమ వృత్తుల అభివృద్ధికొరకువృత్తిసంఘాల ఏర్పాటు చేసుకోవలయునని ప్రభుత్వము వృత్తుల అభివృద్ధికి ఆర్థిక సహకారము చేయుచున్నదనియు తెలుపుతు, ఉదాహరణముగా చేనేత సంఘము తతిమ్మ వృత్తులకన్న ముందుకు వెళ్ళి తమ వృత్తి అభివృద్ధి పరచుకొని ప్రభుత్వము నుండి తగు మొత్తములో ఆర్థిక సహాయము పొందుచున్నదనియు అదే విధముగా ప్రభుత్వము అన్ని వృత్తుల అభివృద్ధికి డబ్బు ప్రతిసంవత్సరము కేటాయించుచున్నది. కాని మనము అట్టి డబ్బు వినియోగము చేసుకోవందువలన ప్రయత్నముతో వెనుకబడ్డ తరగతులు బలమైన సంస్థను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి పొందవలయుననియు, ప్రభుత్వములో యిప్పుడు వెనుకబడ్డ తరగతులకు చెందిన ముఖ్యమంత్రి ఉన్నందున యిట్టి సదవకాశమును వినియోగించుకోవలయునని తెలిపిరి. పరిస్థితము ఉన్న కాంగ్రెసు ప్రభుత్వము యొక్క ఉద్దేశాలను తెల్పుతు దేశాభివృద్ధికి కాంగ్రెసు మినహా ఇతర పార్టీలు సరిపడవనియు అందరము కాంగ్రెసును బలపరచవలయునని తెలిపిరి. మన వెనుకబడ్డ తరగతులకు వ్యవసాయాభివృద్ధికొరకు కాంగ్రెసు ప్రభుత్వము పొరంబోకు, ఖారిజ్ ఖాతా భూములను పట్టాలు చేయుటకు ప్రత్యేకంగా ప్రతి తాలూకాకు లావునీ తహసీలుదారులను నియమించి వారు ప్రతి గ్రామానికి వెళ్ళి గ్రామ ప్రజలను విచారించి గ్రామములోగల ప్రభుత్వ భూములను మన వెనుకబడ్డ తరగతుల వారికి పట్టాలు చేయవలయునని ఆదేశించినది కావున గ్రామానికి లావునీ తహసీలుదారు వచ్చినప్పుడు పెద్ద భూస్వాముల అధీనంలోగల పొరంబోకు భూములను తెలిపి వెనుకబడ్డజాతులవారికి పట్టాలు చేయవలయునని తహసీలుదారుగారితో మనవి చేయవలయునని తెల్పిరి.

తదనంతరము తాలూకా వెనుకబడ్డ తరగతుల సంఘ అడ్‌హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు: చెర్లపల్లి హన్మాగౌడు గారు (గౌడ సంఘం), ఉపాధ్యక్షులు: పద్మ గంగారాంగారు (వంజరి రావుజన్), కార్యదర్శి: ఆదెపురాజం గారు (పద్మశాలి), కోశాధిపతి: గంగారాం వేంప్యాటగారు (విశ్వకర్మ). కార్యవర్గ సభ్యులు: గోనెల సాయన్న (మున్నూరుకాపు), లాలపు నర్సింగు (ముత్రాసి సంఘం), హాలుగొండ నర్సయ్య (గంగపుత్ర సంఘం). కటికె రాజయ్య (కటికె), చాకలి లింగయ్య (రజక సంఘం), పసునూరి గంగారాం (నాయీబ్రాహ్మణ సంఘం), గొల్ల భూమయ్య (యాదవ సంఘం), బాజగౌడు ఇబ్రాహింపట్నం (గౌడ), వారుళ కొండ చిన్నులు, దొర వెంటయ్య, బొలుమల గంగారాం (హరిజన్), గంగ పోచయ్య (హరిజన్), టి. లింబయ్య, దూవ్వ నాయక్ (లంబాడి), వొడ్డె హన్మంతు, చింతల గంగారాం వెల్లుల్లా (హరిజన్), లింబె రాజము (హరిజన్), పోరుమల్ల సాయన్న మెట్టుపల్లి, బోడఆశన్న, పథరాములు గంభీరుపురం (హరిజన్), లంబళ్ళ రాజారాం, యామ ఆశాలు, డాక్టర్ రాంచంద్రంరావు, లంబాడి రాములు యెర్రాపురం, గాండ్ల మల్లయ్య మెట్టుపల్లి, బొడ్డు గంగారాం మెట్టుపల్లి.



హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం నవంబర్ 30

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 టి.జి.ఎస్ వీరరాఘవాచారి, 7-45 సంగీతశిక్షణ. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే). 1-00 మహిళా సమాజం, 1-30 బాలకృష్ణరావు తుల్సీ, 1-50 తె-వా, 2-00 బాలకృష్ణరావు తుల్సీ, 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటిక (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్, 7-30 "రేడియో వార్తావాహిని", 7-40 సుగమ్‌సంగీత్ 7-50 నిర్మల్ పరిశ్రమపై ఆంగ్లంలో రూపకం, 8-00 వ్రతుకనేర్చిన వాళ్ళు నాటిక రచన: ఐ. దక్షిణా మూర్తి, 8-30 గురజాడ అప్పారావు గారి కన్యాశుల్కం గోష్ఠి, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ ప్రసంగ కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 9-50 బాలకృష్ణరావు తుల్సీ, 10-00 ఆంథోనీ మాక్యూన్: వయోలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 వేణువు, 2-20 టి.జి.ఎస్. వీరరాఘవాచారి, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 [illegible] 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆం-వా, 9-15 సంగీత నాటక శిక్షణ. 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని (హైద్రాబాద్ నుండి రిలే) 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె. 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే). 1-30 ఎమ్, కమలాదేవి, 1-50 తె.వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 ఎ.ఐ.ఆర్. వాద్య బృందం. 3-45 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాద్ నుండి రిలే). 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేడియో వార్తావాహిని (హైద్రాబాద్ నుండి రిలే), 7-40 లలిత సంగీతము: శాతాబసవకుమారి, 8-00 హైద్రాబాద్ వలె, 8-30 గురజాడ అప్పారావుగారి కన్యాశుల్కముపై గోష్ఠి (హైద్రాబాద్ నుండి రిలే). 9-00 ఆం.వా. 9-15 లలిత సంగీతం; శాతాబసవకుమారి, 9-30 ఆంగ్లంలో ప్రసంగం, 9-50 ఎమ్. కమలాదేవి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కేబుల్ టెన్నిస్ టోర్నమెంటు

హైద్రాబాద్, నవం 28

నిన్న ఫతేమైదానంలో జరిగిన 28వ జాతీయఇంటర్ కేబుల్ టెన్నిస్ అసోసియేషను ఛాంపియన్ షిప్పుకు ప్రారంభోత్సవం చేస్తూ ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బొంబాయిలో జరుగబోయే ఆసియన్ పోటీలలో భారతదేశం గణనీయమైన ఆటను ప్రదర్శించగలదని ఆశించారు.

క్రీడాకారులకు జయం కలగాలని ఆకాంక్షించారు.

వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

భారతదేశం నుండి, సిలోన్ నుండి మొత్తం 19 జట్లు ఈ పోటీలలో పాల్గొన్నవి. ఇవి 8 రోజులపాటు జరుగుతవి.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, నవంబర్ 28
(క్వింటల్ ధరలు)

	రు. న	రు.న
నానకరాంలు	50-10	53-10
గర్కలు	41-10	43-70
పాలకుర్కులు	47-00	59-00
24 నంబర్లు	64.80	66-10
బంగారుతీగెలు	60-20	65-20
గుజ్జులు	52.00	61-00
గొట్టెయ్యం	39-40	42-40
కుసుమయ్యం	57-20	58-90
డొడ్డు బియ్యం	48-20	50-10
సెంబ్రు గోధుమ	51-50	55-80
సాంబర్లు		
కొత్తసాంబర్లు	53-10	58-00
మూకలు	35-10	45-00
వరంగల్ సాం॥	67-80	73-00
బన్సీగోధుమలు	60-00	62-00
కుస్మలు	58 94	59-84
కందులు పెద్దవి	38-00	42-00
కందులు చిన్నవి	33 00	36.50
మినుములు	40-00	47-40
పెసలు	42-00	46-00
తెల్లం కొ॥	35-00	50.00
పెసళ్ళు కొ॥	40-00	44-00
తెల్లజొన్నలు	45-55	47-33
పచ్చజొన్నలు	33-00	34-50
మిరపకాయలు	120-00	200-00
పసుపు	105-00	108-00
ఎల్లిగడ్డ కొ॥	18-00	25-00
చింతపండు కొ॥	40-00	90-00
నల్ల పులువలు	33-00	36-00
తెల్లనువ్వులు	108-00	115-00
నల్లలు	40-00	42-00
పెద్ద కందిపప్పు	62-52	64-30
చిన్న కందిపప్పు	51-30	53-58
శెనగపప్పు	54-48	55-37
పెసరపప్పు	58-00	59-84
మినుపప్పు	61-62	62-52
ఆముదాలు	66-00	68-00
లంకపిండి	40-19	41-08
[illegible]		
యెర్ర కొబ్బర్లు [illegible]		
అల్లం		
యెల్లిగడ్డ	25-00	50-00
పల్కునూనె	189-57	
ధనియాలు	95-00	105-00
శర్కరి గోధుమలు	67-00	69-36
లంకపప్పులు	85-72	86-62
యెర్ర గోధుమలు	52-00	55.00

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4890	
హైద్రాబాద్, నవం 28	
బంగారం	186.12
ఆర్నోక్ చిప్స్	186 87
నవరన్	90.00
వెండి 100 తు॥	226 50
చిల్లర	2.80

పాపన్నపేటలో సోషల్ క్లబ్

పాపన్నపేట, నవం 28

పాపన్నపేట జిల్లా మెదక్‌లోనిది. యింతకుపూర్వము ఇచట క్లబ్ గ్రంథాలయములు లేకుండెను. గ్రామ పోలీస్ ఆల్ తాఫ్‌హుస్సేన్ యస్.ఇ అధ్యక్షతన ఒక సమావేశం జరుపబడినది. క్లబ్‌కు ఫర్నిచర్స్ మరియు దినపత్రిక తెప్పించు ప్రయత్నము జరిగినది. క్లబ్ ఎన్నికలు ఈ క్రింది విధముగ జరిగినవి.

శ్రీ రాంనాథం హెచ్. ఎం. అధ్యక్షులు: ఉపాధ్యక్షులు: డాక్టర్ ముంతాజ్ మెహిదీ, కార్యదర్శి: ఎస్. లక్ష్మీనారాయణ సహాయ కార్యదర్శి: కె. లక్ష్మీనారాయణ- కోశాధికారి: పి. సుదర్శన్.

కార్యవర్గసభ్యులు: స్థానిక ప్రభుత్వోద్యోగులు శ్రీ స్థానిక పోలీసు యస్ ఐ. అఫీజలి యమానా కంపౌండర్ జికియొద్దీన్ బాలన్సేస్ గోదామ్ నాజర్ అబ్దుల్ జాఫర్, రెవెన్యూ గిర్దావరు, ఏ. వీరప్ప పోస్టుమెన్.

ఉపాధ్యాయులు రాంనాథంగారు: ఖాజామొహియొద్దీన్ బి. మల్లయ్య-టి. రాంచంద్రారెడ్డి, డి. పండప్ప, రాంకిష్టయ్య, ఎం. ఎం. టి. రామయ్య గోపాల్ హెచ్. హెచ్.

శ్రీ నిరంజన స్వాములవారు ఈ యొక్క క్లబ్‌కు గ్రంథాలయమునకు ఇరువందల రూపాయలు విరాళము ఇవ్వగలనని వాగ్దానము చేసినారు.

ప్రకటన

ఆగ్జిలరీ నర్స్ మంత్రసానుల కోర్సు ఆంధ్రప్రదేశ్

గవర్నమెంట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ నిజామాబాద్‌నందు 1-1-1961 నుండి ప్రారంభించబడే పై కోర్సుకు మహిళా అభ్యర్థినులనుండి 18-12-1960 వరకు అందునట్లు దరఖాస్తులు కోరబడు చున్నవి.

కనీస విద్యాయోగ్యతలు (ఎ) పాఠశాలలో మొదటి 7 తరగతులు పూర్తిచేసి యుండవలెను లేక (బి) స్టాండర్డ్‌కు మరియు ఆస్థాయికి లెక్కలు మరియు సామాన్య శాస్త్రముతో తెలుగు భాషలోనైన ప్రవేశ పరీక్ష ప్యాసయి యుండవలెను. (ఎ)

బోధనాభాష తెలుగు: వయస్సు 1-1-1961కి 17 సంవత్సరములైనను 30 సం॥ లోపుగాను వుండవలెను. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులలో దిగువ పేర్కొనబడిన వివరముల పేర్కొనుచు అట్టి వాటిని. సూపరింటెండెంట్ గవర్నమెంట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ నిజామాబాద్‌కు 18-12-1960 సా॥ 4-0 గం. వరకు అందునట్లు పంపవలెను.

1. పూర్తిపేరు (బిడి అక్షరములలో)
2. అడ్రసు.
3. వయస్సు- పుట్టిన తేది.
4. వర్గము (డిప్యూటీ తహసిల్దార్ పదవికి తక్కువ కానట్టి రెవెన్యూ అధికారులనుండి సర్టిఫికెట్ జతపరుచ వలెను) వెనుకబడ్డ తరగతుల విషయములో మాత్రమే.
5. విద్యా యోగ్యతలు.
6. పుట్టిన ప్రదేశము.
7. అభ్యర్థిని అవివాహిత/ వివాహిత/ విధంతువు.
8. అభ్యర్థిని సంతకము.

ఈ కోర్సు రెండు సంవత్సరముల కాలము పొడిగించబడి ప్రతి అభ్యర్థినికి అన్ని అలవెన్సులు కలుపుకొని నెలకు రు. 50/- స్టయిపెండ్ చెల్లించబడును. అభ్యర్థినులు నిజామాబాద్‌లోని సెలక్షన్ కమిటీముందు సూపరింటెండెంట్‌చే పిలువబడినప్పుడు తమ స్వంత ఖర్చులపై హాజరు కావలసి యుండును. పోస్టు సంఖ్య 20. నిజామాబాద్ జిల్లా వారికి ప్రాధాన్యం యివ్వబడును.

డాక్టర్ మహమ్మద్ గులాంనబీ
సూపరింటెండెంటు అండ్ డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్ నిజామాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటవీశాఖ వరంగల్ సర్కిల్ తునికిఆకు

వేలము ప్రకటన

వరంగల్ సర్కిల్‌కు సంబంధించిన ఫారెస్టు డివిజన్‌లలోని తునికి ఆకు 2½ సంవత్సరములకు అనగా 1-1-1961 నుండి 30-6-1963 వరకు ఈ క్రింద కనబరచిన తేదీలలో ఆయా డివిజన్‌లు ఫారెస్టు ఆఫీసు లేక ఇతర స్థలములలో ఆయా డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్‌గారిచే బహిరంగముగా వేలము వేయబడును. వివరములకు ఆయా డివిజన్‌ల ఫారెస్టు ఆఫీసర్లను సంప్రదించవలెను.

వరుస సంఖ్య	డివిజన్	వేలము తేది మరియు కాలము	వేలము జరుగు స్థలము
1	2	3	4
1.	నల్లగొండ	2, 3 డిసెంబర్ 1960 ఉదయం 11 గం॥కు	నల్లగొండ డివిజనల్ ఆఫీసు
2.	వికారాబాద్	5, 6 డిసెంబర్ 1960 ఉదయం 11 గం॥కు	వికారాబాద్ ..
3.	[illegible]	[illegible]	[illegible]
4.	కరీంనగర్	[illegible] సెంబర్ 1960 ఉదయం 11 గం॥కు	కరీంనగర్ ..
5.	వరంగల్	15, 16 డిసెంబర్ 1960 ఉదయం 11 గం॥కు	వరంగల్ ..
6.	ఖమ్మం	19, 20 డిసెంబర్ 1960 ఉదయం 11 గం॥కు	ఖమ్మం ..
7.	పాల్వంచ	22, 23 డిసెంబర్ 1960 ఉదయం 11 గం॥కు	పాల్వంచ ..

కన్‌సర్‌వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు వరంగల్ సర్కిల్.

4 వ సంయుక్త వారము

సారథీ స్టూడియో వారి

కుంకుమ రేఖ

సావిత్రి, జగ్గయ్య, రేలంగి, బాలయ్య, డెయిసిఇరానీ.

దీపక్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్ | శ్రీనివాస్ వరంగల్

నేడు 3 ఆటలు: 6-15 9-30.

పెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

(Nima) —నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

సదరన్ మూవిటోన్స్ వారి:

బాగ్దాద్ గజదొంగ

(తెలుగులో)

డిలక్స్ ఫిలిమ్స్ వారు సమర్పించుచున్నారు.

తా॥ వైజయంతిమాల, ఎం. జి. రామచంద్రన్, పాలెన్, సంధ్య.

జమ్‌ఖుద్ మహల్ హైద్రాబాదు 3.00, 6 30, 9-30 | అజంతా సికింద్రాబాదు 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి- వరంగల్

—వాణి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

17 వ సంయుక్త వారము

వి. వి. వి. యస్ యం. వారి

భట్టి విక్రమార్క

(తెలుగు)

తా॥ ఎన్.టి. రామారావు, అంజలి, రేలంగి, మరియు ఎస్. వి. రంగారావు.

రీగల్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 6-00, 9-30.

(Nima) —అమర్ పిక్చర్స్ విడుదల.

నేషనల్ ఎక్కో వారి

మొట్టమొదటి

ట్రాన్సిస్టర్లుగల రేడియో

మోడలు బి-751



అందమైన పెద్ద క్యాబినెట్! ఎంతో స్పష్టమైన ధ్వని!

ఈమధ్య రేడియోల అభివృద్ధిని పురస్కరించుకొని, నేషనల్-ఎక్కో-కంపెనీవారు వారి మొట్టమొదటి ట్రాన్సిస్టర్లుగల సెట్, బ్యాటరీమీద పనిచేసే మోడలు బి-751 రేడియోను అందజేస్తున్నారు!

ఈ సెట్ మీకు ట్రాన్సిస్టర్ రేడియోయొక్క సదుపాయములను మరియు ఒక పెద్ద దూరాలు రేడియోయొక్క శక్తి మరియు గ్రాహ్యతలను అందజేస్తుంది. మీ దగ్గరలోనున్న ఏ నేషనల్-ఎక్కో-డీలర్లనైనా దీనిని ఉచితముగా పెట్టమని వినండి. ఎల్లప్పుడూ అధికారము పొందిన నేషనల్-ఎక్కో-డీలర్ల వద్ద మాత్రమే కొనండి.

మోడలు బి-751: 9 విధములుగా పనిచేసే 3 ట్రాన్సిస్టర్లు మరియు 4 వాల్వులు. ప్రపంచములో అన్ని ప్రోగ్రాములను వినవచ్చును. పియానో-కీ సెలెక్షన్‌గల 4 బ్యాండులు. స్టేషనులను సరిగా మరియు సులభముగా పెట్టుకొనుటకు మేజిక్-ఆయ్ మరియు లాగింగ్ స్కేల్. సొగసైన మోర్డెడ్ క్యాబినెట్. గ్రామఫోన్ మరియు అదనపు స్పీకరుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు.

రు. 425.00

స్థానిక పన్నులు అదనము

నేషనల్-ఎక్కో-రేడియోలు శ్రేష్ఠమైనవని —అని 'మాస్‌సూనైజ్' చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • మద్రాసు • కలకత్తా • పాట్నా • ఢిల్లీ • బెంగుళూరు • సికింద్రాబాదు

JWT-GRA. 1099

అధికారం పొందిన డీలర్స్:

(1) కాళిదాస్ రేడియోస్ నుల్తాన్ బజార్, హైద్రాబాద్, ఫోన్: 4594

(2) కాళిదాస్ బి. పురోహిత్ 6642, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 7292

(3) హైదరాబాద్ రేడియో హౌస్, ఆబిడ్ రోడ్, ఫోన్: 4178.

1938 సం॥ నుండి "ఎక్కో" రేడియోలకు నియమింపబడిన డీలర్స్:

నిరాయుధీకరణ, అంతర్జాతీయ భద్రతా సమస్యలు

జయప్రదంగా పరిష్కరించడంపైనే ప్రపంచ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని క్రుశ్చేవ్

మాస్కో, నవంబరు 28

నిరాయుధీకరణ,అంతర్జాతీయ భద్రత లనే సమస్యల్ని జయప్రదంగా పరిష్కరించడంపైనే ప్రపంచ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రజ్ఞుల విశ్వమహా సభకు ఒక సందేశాన్ని పంపించారు.

శాస్త్రవేత్తలు ప్రస్తుత సాయుధ సమరాన్ని సమాప్తం చేయించి నిరాయుధీకరణకు దోహదం చేయాలన్ని ఆయన అన్నారు.

స్కాటియాలోని పగ్వాష్‌లోగల తన యింటిలో ప్రపంచ సమస్యలపై దర్శ జరపడానికి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తల్ని కైరస్ ఈటన్ సమావేశ పరిచారు.

క్రుశ్చేవ్ నిరాయుధీకరణకు పశ్చిమ రాజ్యాలు అంగీకరిస్తే సోవియట్ యూనియన్ ప్రయత్నిస్తుందన్నారు.

స్వరాజ్యంతోతృప్తిపడక సురాజ్యాన్ని సాధించుకోవాలి

శ్రీ సి. రాజగోపాలాచారి సలహా

బెల్గాం, నవంబర్ 28

జాతి సంక్షేమంకొరకై మంచి ప్రభుత్వంలేక సురాజ్యాన్ని స్థాపించాల్సిఉన్నదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి తెలిపారు.

బెల్గాం జిల్లా స్వతంత్రపార్టీ సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీరాజగోపాలాచారి స్వరాజ్యం సాధించుకొనడంతోనే ప్రజలుసంతృప్తి పడరాదని సురాజ్యాన్ని గూడా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ప్ర[illegible]

బందరులో ధన్వంతరి జయంతి

బందరు, నవంబరు 28

శ్రీమద్ధన్వంతరి భగవానునిజయంత్యుత్సవము బందరులో దెమ్మనగిరి పేటలో జల్లు సుబ్బారావుగారి సత్రములో జరుపబడెను. శ్రీమద్ధన్వంతరి భగవానునిపూజ, అర్చనలు శాస్త్రోక్తంగా శ్రీమాన్ గుడిపూడి విఠ్ఠలనన అప్పలాచార్యులుగారిచే జరుపబడెను. పట్టణములోగల అనేకమంది వైద్యులు విచ్చేసినారు. ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ఉపాధ్యక్షులు పండిత వి. టి. వి. రామానుజస్వామిగారు, మండలి కార్యదర్శి వైద్యశ్రీ వ్రజాళచంద్ర శతపథిగారలు ఉత్సవ కార్యక్రమములో పాల్గొని ఆయుర్వేదాభ్యున్నతిని గూర్చి ప్రసంగించినారు. ఆయుర్వేద వైద్యాభ్యున్నతి యెడ ప్రభుత్వం తూష్ణీభావం జూపడము తగదన్నారు.

లఘుపరిశ్రమలకై రు. 20 కోట్లు

తృతీయ ప్రణాళికలో ప్రత్యేకించబడినట్లు శ్రీ కొండా లక్ష్మణ్ వెల్లడి

వరంగల్, నవంబర్ 28

ప్రయివేటు రంగంలో నూతన పరిశ్రమలను స్థాపించువారికి ప్రభుత్వం సాంకేతిక సహాయము యితర సహకారములనిచ్చి తోడ్పడగలదని నేడు వరంగల్ పురపాలక సంఘ సన్మానమునకు జవాబిస్తూ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ అన్నారు.

ధనికులు పరిశ్రమలకు పెట్టుబడి పెట్టాలని, వరంగల్‌ను ఇండస్ట్రియల్ టౌన్‌గా మార్చవచ్చని, పరిశ్రమగారాలను స్థాపించుటకు పురపాలక సంఘం 1 లేక 2 వందల ఎకరాల భూమిని ప్రత్యేకించి రోడ్లు వేయించి విద్యుత్తు మరియు నీటి సౌకర్యాలను కలిగించాలని మంత్రి అన్నారు.

రాష్ట్ర తృతీయ ప్రణాళికలో లఘు,గృహపరిశ్రమలకై రు.20కోట్లు ప్రత్యేకించబడినట్లు శ్రీ కొండా లక్ష్మణ్ తెలిపారు.

ధనాశ్రీలో పంచాయత్ హాల్

జహీరాబాద్, నవం 28

జహీరాబాద్ తాలూకా ధనాశ్రీ గ్రామములోనిది. 6000 వ్యయంతో నిర్మించిన పంచాయత్‌హాల్‌ను మెదక్ జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీనరసింహారెడ్డి శుక్రవారంనాడు ఆరంభించారు. [illegible] ఐదింట్ల మిగతా సగము గ్రామ సమితి భరించింది.

శ్రీతులసీల రామచంద్రరావు

కొత్తఢిల్లీ, నవం 28

ఈ సంవత్సరం భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖవారు జరిపిన వయోజన విద్యా విషయక గ్రంథ రచనా పోటీలలో వీరువ్రాసిన చెట్టు-చేమ అనే పుస్తకానికి అయిదు వందల రూపాయల బహుమతి లభించింది. ఇలాంటి బహుమానమే 1958 సంవత్సరపు పోటీలలో వీరు రచించిన "భూదేవి" అనే పుస్తకాని కిదివరలో లభించింది. వీరు వ్యవసాయ శాస్త్ర పట్టభద్రులు ప్రస్తుతం భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయమంత్రిత్వ శాఖలో తెలుగు సంపాదకులుగా పని చేస్తున్నారు.

శుభవార్త!

హైదరాబాద్, సికిందరాబాద్ నగరములలోని మా ఖాతాదారులకు తెలియజేయునదేమనగా, మా గ్వాలియర్ ఫ్యాక్టరీలో స్వచ్ఛమైన పాలు మరియు గ్లూకోజ్‌తో పరిశుభ్రముగా తయారుచేయబడినట్టి జె. బి. గ్లూకోజ్ మరియు ఇతర రకముల బిస్కట్లు వచ్చినవని తెలుపుటకు సంతసించుచున్నాము.

పరిమితమైన స్టాకు వున్నందున దయచేసి మీకు కావలసిన వాటిని వెంటనే మా హైదరాబాద్. సికిందరాబాద్‌ల లోని ఏజంట్ల నుండి పొందండి :-

జె. బి. మంఘూరామ్ & కంపెని

హైదరాబాద్ ఏజంట్లు :- మెసర్స్: వి. మోతిరామ్ అండ్ కంపెని
ఆబిడ్‌రోడ్: ఫోన్ నెం: 363.

సికిందరాబాద్ ఏజంట్లు :- మెసర్స్: కె. మోతిరామ్ అండ్ కంపెని
బజార్ బజార్ ఫోన్ నెం: 6790.

(A. A.)

గద్వాల వార్తలు

(మా. వి.)

గద్వాల, నవం 28

గద్వాలలో సెన్సస్ జనాభా లెక్కల సేకరణాశిక్షణ కార్యక్రమాలు బహు చురుకుగా సాగుచున్నవి. గద్వాలలోని ప్రభుత్వ ఉద్యోగులే కాక వివిధ పాఠశాలల ఉపాధ్యాయ వర్గాలు, గద్వాలలోని కళాశాల అధ్యాపక బృందంకూడ యీ శిక్షణా తరగతులకు హాజరగుచున్నారు.

గద్వాలలోకళాశాలనూతనముగా యీయేడే ఆరంభం కావడము పి. యు, సి. తరగతికి గవర్నమెంటు పరీక్షలు నిర్వహింపబడడంతో కళాశాల ప్రిన్సిపాలు, అధ్యాపక బృందం యేలాంటి బండుగ పబ్బం సెలవులను కూడ ఉపయోగించుకోకుండా ప్రయివేటుక్లాసులుపెట్టి కోర్సు ముగించుచున్నారు. కళాశాల అధ్యాపకులను యీ జనాభా లెక్కలపనులకు వినియోగించు కొనడంతో కాలేజీలో పాఠాలుపండుకొని నిద్రపోవుచున్నవి.

వ్యక్తుల అర్హతలూ అంతస్థూ, గౌరవాలు యేవీ గమనించ కుండా స్థానిక ప్రభుత్వాధికారులు యీ కళాశాల అధ్యాపకులను సాధారణ బంట్రోతులలాగా పరిగణించు చున్నట్లుగా అసంతృప్తి ప్రబలినది. ఈ మధ్య ఒక మీటింగులో అరెస్టు కూడ చేసి కూడపట్టి మిమ్ములను రప్పించుకొనే అధికారమున్నది మాకు అని స్థానిక డిప్యూటీ కలెక్టరు వగయిరాలు కాలేజీ లెక్చరర్లనుఅన్నారని తెలియుచున్నది. మావిలేఖరి విచారించగా కొందరు లెక్చరర్లు దేశంకోసం పని చేయడానికి ఎప్పుడూ సంసిద్ధమే కాని అధికారులుగా వర్తించేవారు తదితరులను తమ సేవకులుగా అనుకొని వ్యవహరిస్తున్నారు. అదే మాకు బాధాకరముగా ఉన్నది అన్నారు. కళాశాల అధికార వర్గముకూడ ప్రభుత్వాధికారుల వైఖరులపట్ల తీవ్ర అసంతృప్తితో వున్నారు.

శ్రీ ప్రసుమర్తి ఆదినారాయణ [illegible] రాష్ట్ర విద్యా [illegible] కార్యాలయంలో [illegible] ఇన్‌స్పెక్టర్ [illegible] డిప్యూటీ విద్యాధికారిగా నియమించబడ్డారు. ఇక్కడ ఆ ఉద్యోగంలో వున్న శ్రీ జి. గోపాలకృష్ణ కాకినాడ బదిలీ అయినారు.

శ్రీ దోనేపూడి ఈశ్వర వెంకటేశ్వర్లు కృష్ణాజిల్లా కో- ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ పాలకవర్గం సభ్యుడుగా నియమితులైనారు.

(స్వ.వి.)

మెటుపల్లి హరిజన వాడలో అగ్నిప్రమాదం

26 ఇండ్లు భస్మీపటలం

మెటుపల్లి, నవం 28

స్థానిక మెటుపల్లి హరిజనవాడలో 25 వ తేదీ సాయంత్రం 6 గంటలకు అగ్నిప్రమాదము సంభవించి 26 ఇండ్లు, భస్మీపటలమైనవి. ఆహార దినుసులు, బట్టలు, ఇంటిసామాగ్రి వగైరా నష్టం చెందిన విలువ సుమారు రూ.25000లు అని అంచనా వేయబడుతున్నది. దీనివలన 26 కుటుంబాలు నిరాశ్రయమైనవి. ఇండ్లలోనివారు అడవికి వ్యవసాయపనులపై వెళ్ళిన సమయంలో యీ ప్రమాదం సంభవించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం సమావేశం

హైదరాబాద్, నవంబర్ 28

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం సమావేశం 1960 నవంబరు 25వ తేదీ సాయంత్రం జరిగింది. ప్రజారోగ్యం స్థానిక పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన ఉపసంఘం "తెలంగాణాలో మునిసిపాలిటీలన్నికలు" అనే అంశంపై సమర్పించిన అయిదవ నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాత సంఘం సమావేశం కాలనిర్ణయము లేకుండా వాయిదాపడింది.

నగర వార్తలు

భారత సాంఘిక సేవాసమాఖ్య ఆంధ్రప్రదేశ్ శాఖ

భారత సాంఘిక సేవా సమాఖ్య ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యవర్గము గత శనివారము సమావేశమైనాఖప్రధాన కార్యాలయానికి సభ్యత్వ రెసుము చేరే ఆఖరుతేది డిసెంబరు 25గా నిర్ణయించినది. సమాఖ్య సర్వసభ్య సమావేశం 1961జనవరి 29వ తేదీ మధ్యాహ్నము 2 గంటలకు రెడ్‌హిల్స్‌లోని సమాఖ్య కార్యాలయములో జరుగుతుంది.

జవహర్ నగర్ కార్మిక కాలనీ బస్తీ కాంగ్రెస్‌కై అభ్యర్థన

చిక్కడపల్లి మండలంలోని కాంగ్రెసు కార్యకర్తలు నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. రాందేవు అధ్యక్షతన సమావేశమై ఇతోధికంగా నిర్మాణ కార్యక్రమం నిర్వహించేందుకై జవహర్ నగర్ లేబర్ కాలనీకి ప్రత్యేకంగా బస్తీకాంగ్రెసుయూనిట్ ఏర్పాటు కావాలని కోరారు. శ్రీయుతులు కె, సీతయ్యగుప్త (ఎం. ఎల్. ఏ.) ఎస్. బి. యాదగిరి, లక్ష్మీనారాయణ మున్నగువారు ప్రసంగించారు

"11 వ ఆంధ్రాభ్యుదయోత్సవముల కార్యనిర్వాహక వర్గము"

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులచే జరుపబడు "ఆంధ్రాభ్యుదయోత్సవము"లకు యీ క్రిందివారు కార్యనిర్వాహకులుగా ఎన్నుకొనబడినారు.

అధ్యక్షులు యం. రఘురామారావు, ప్రధానకార్యదర్శి పి. రాఘవరెడ్డి, విశోద కార్యదర్శిని కుమారి విఠ్ఠల్ బాయి, ప్రచార కార్యదర్శి ఎస్. మాధవరావు, సాహిత్య కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కోశాధిపతి జి. రామిరెడ్డి, ఆర్థిక సభ్యులు జె. భాస్కర్ రావు,శ్రీదామోదర రెడ్డి. కార్యవర్గ సభ్యులు : శ్రీమతి సత్యకుమారి, పాంచజన్యం, జనార్దనరెడ్డి, రాఘవులు, సుభాష్ బాబు.

ఆటోమొబైల్ ఉద్యోగుల సంఘం [illegible]

సంఘ వార్షిక సర్వసాధ్య సమావేశములో సభ కధ్యక్షతవహించిన ఆంధ్రప్రదేశ్ దుకాణఉద్యోగులసంఘకార్యదర్శి శ్రీ పి. వాసుదేవ్ ఆటోమొబైల్ ఫ్యాక్టరీల, కొట్టుల యజమానులను కోరారు. ఈ సమావేశములో ఆటోమొబైల్ ఉద్యోగుల సమస్యలను గురించి చలుతీర్మానాలు చేయబడినవి.

కనీస వేతన నిర్ణాయక సంఘాన్నొకదానిని స్థాపించాలని, వైద్య భీమాపథకం, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు కలిగించాలని, దుకాణాల చట్టాన్ని సవరించాలని చేయబడిన తీర్మానములు అందు ముఖ్యమైనవి.

అభ్యుదయ కళాసమితి పోటీల ఫలితాలు

నవంబర్ 30 వ తేదీన అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యమున జరుగనున్న మహాకవి గురజాడ జయంతి సందర్భమున 26, 27 తేదీలలోజరుపబడినపోటీలలో క్రింద పేర్కొనినవారు బహుమతులను పొందినారు.

కళాశాల విద్యార్థుల వక్తృత్వము:-

ప్రథమ బహుమతి జె వెంకటేశ్వరరావు, (లాకళాశాల).

ద్వితీయ బహుమతి ఎ. వి. సుబ్బారావు (వివేకవర్ధని సాయంకళాశాల).

తృతీయ బహుమతి కె. వై. రెడ్డి (నిజాం కళాశాల).

ఉన్నత పాఠశాల విద్యార్థుల వక్తృత్వము

ప్రథమ బహుమతి కుమారి యమ్. పద్మజ (నారాయణగూడ బాలికోన్నత పాఠశాల.)

ప్రథమ బహుమతి సి. కృష్ణ (మెథడిస్టు హైస్కూల్.)

ద్వితీయ బహుమతి: కుమారి స్వర్ణ కామేశ్వరి (నారాయణ గూడ బాలికల పాఠశాల.)

తృతీయ బహుమతి సుబ్రహ్మణ్యం (మెథడిస్టుహైస్కూల్.)

పాటల పోటీ :-

ప్రథమ బహుమతి కుమారి సావిత్రి (సైన్సు కళాశాల.)

ద్వితీయబహుమతి డి. కృష్ణమూర్తి (సుల్తాన్ బజార్ హైస్కూల్.)

తృతీయ బహుమతి జి. భీమశంకర్ (చాదర్ ఘాట్ హైస్కూల్.)

వ్యాస రచన పోటీ ఫలితాలు ప్రకటింపబడనున్నవి.

నెల్లూరు పాలసరఫరా పథకం

హైదరాబాద్, నవంబరు 28

నెల్లూరు పట్టణంలో వర్తమాన ఆర్థిక సంవత్సరం (1960–61)లో రు 2.62 లక్షలకు మించని వ్యయంతో పాలసరఫరాపథకాన్ని కొనసాగించడానికై ప్రభుత్వం ఆదేశించింది.

లేఖావళి

ఆంధ్రాభ్యుదయ ఉత్సవములు

ఆర్యా!

ఒక దశాబ్దము నుండి జంటనగరాలలో విద్యార్థులచే నిర్వహించబడుచున్న ఆంధ్రాభ్యుదయోత్సవములు ప్రజానీకములో కొంత ఖ్యాతిని సంపాదించుకున్నాయి. ఈనాటి ఉత్సవ నిర్వాహకుల తీరుతెన్నుల పరిశీలిస్తే ప్రారంభకుల ఉద్దేశ్యాలను పూర్తిగా దిగమింగేశారు. ఆనాడు రాజధానీ నగరములో తెలుగు సంస్కృతిని, కళలను పోషించే సంస్థలు ఏవియు లేక వాటికి ఒక రూపాన్ని చేకూర్చ ఈ ఉత్సవాలు ఆరంభించబడ్డాయి. కొన్ని సంవత్సరాలవరకు తెలుగు పౌరుషం మెరుగెత్తింది. కాని కొంతకాలము నుండి ఉత్సవాధిక్యములో విభిన్న శక్తులు బయలు దేరాయి. నిర్వాహకులలో రాజకీయాలు, కలతలు మొలకెత్తి బాగా తిష్ఠవేసికొని గత రెండు మూడు సంవత్సరాల నుండి ప్రజాద్రవ్యాన్ని కాజేయడము దుర్వినియోగ పర్చడము జరుగుచున్నది.

ఉత్సవాలు కొంత అధిక్యమును సంపాదించిన తర్వాత వదవుల తావత్రియము, ముఠా నాయకత్వాలు రేకెత్తాయి. అంతటితో ఆగక నిర్వాహకులలో కలతలు, విరోధాలు ఏర్పడి ఉత్సవాలను పురోగమనము నుండి తిరోగమనానికి దారితీయించాయి. ఇక వీటి వెంబడి అధికారాలలోఉన్న వాండ్లు డబ్బును భోగభాగ్యాలకు అంటే వోటట్కు, సినిమాలు ఇతరత్రా వినియోగిస్తున్నారు. వ్యతిరేకస్తులు తాము వసూలుచేసిన డబ్బును అధికారుల ప్రవర్తనచూసి తాము మాత్రమేమి తక్కువని, తమను ప్రశ్నించే దాతలే లేరని కాజేస్తున్నారు. ఇవి ఈనాడు బాగా బలిసిపోయినాయి.

వీటన్నిటికి కారణము నిర్వాహకలోపమే. విశ్వవిద్యాలయాధికారులు ఈ కార్యక్రమాల గూర్చి ఏనాడూ పట్టింపు తీసుకోలేదు. నామమాత్రానికి అధ్యాపకవర్గమునుండి అధ్యక్షులు గౌరవాధికారాలు అలంకరిస్తున్నారు. వారికి విద్యార్థులకు సరియైన సంబంధాలు లేకమునుందలించే తాహత్తు లేకను అట్లు [illegible]నినను లాభములేక తమ ప్రతిష్ఠకు [illegible] గౌరవ [illegible] సంవత్సరము కాబట్టి తప్పులను గమనించినను పట్టింపు చేయక తమ బాధ్యతలను గౌరవాస్పదానికే పరిమితము చేసి తప్పుకుంటున్నారు. ఈ విధంగా ఎవరికి వారే యమునాతీరే!

ప్రజాద్రవ్యాన్ని దుర్వినియోగముచేయడం సహించరానిదిమరియు క్షమించరానిది. ఇందు గూర్చి కొంత కాలము నుండి విద్యార్థులలో గుసగుసలు బయలుదేరే ఉన్నాయి. కప్పిపుచ్చుటానికి ఆర్థిక సంఘము అని ఇవి అంటూ కొన్ని నిష్ప్రయోజక కట్టుబాట్లు చేశారు. ఎన్ని ఏర్పాట్లుచేసినా కాజేయడము నేది నానాటికి మితిమీరి అధికారానికి వస్తున్నది. వడ్డన జరిగేది మరియు జరిపించేది సజాతీయులదే కదా!

గత సంవత్సరం మరియు అంతకు ముందు బాధ్యులైన కార్యదర్శులను ఈ విషయాల గూర్చి ప్రశ్నిద్దాము. ఒక రూపాయివద్ద నుండి ఎవరివద్ద నుండి ఎన్ని వసూలైన సంగతి తెలుపగలుగుతారా? చందా పుస్తకాలు ఎన్ని అచ్చేయించారు? మొత్తము పుస్తకాలు తిరిగి వచ్చాయా? మాయమైన వాటిని గూర్చి ఎందుకు చర్య జరగలేదు? ఖర్చులు ఎవరు, ఎంత, ఎందుకు చేశారన్న విచక్షణ ఎందుకు లేదు? చందా పుస్తకాల లెక్క చూయిస్తూ ఆదాయ వ్యయ ఆడిట్ చేయించే ధైర్యం ఉందా? ఉత్సవాల విశిష్టత దిగజారి పోవడానికి కారణమేమి? గత సంవత్సరము బహుమతులివ్వక పోవడానికి ప్రధాన కారణం మరియు ఈ సంవత్సరము పంపిణీచేసిన బహుమతుల విలువలను పూర్తిగా పడగొట్టినదెందుకు? ఇందులకు కార్యదర్శుల ఇంద్రజాలమ హేంద్రజాలము హేతువు కాదా? ముమ్మాటికి అని వక్కాణిస్తున్నాను.

ఇంతకూ నేను చెప్పదలచుకున్న దేమంటే ఉత్సవాలకు ఆర్థికంగా పోర్థికంగా సహాయము చేసేవారు పై విషయాలను గమనించ వేడుక. ఉత్సవాల నిర్వహణలో బలవత్తరమైన మార్పులు రావలసి యున్నవి. విశ్వవిద్యాలయ అధికారులు సరియైన చర్యను తీసుకొని అధికారాన్ని చేపట్టాలి. లేదా తమ ఉపకారము బూడిదలో పోసిన పన్నీరు కాగలదని తెలుపడానికి విచారిస్తున్నాను. ఎటొచ్చి కార్యనిర్వాహకవర్గము వారు తమ కాంక్షలను వదవులపైకి స్వలాభాలకు డబ్బును దుర్వినియోగపర్చే మమతలో యున్నారు. కావున ఎంతైనా జాగ్రత్త అవసరముంది.

ఇట్లు

యం. మాధవరెడ్డి

28-11-60 న్యాయకళాశాలవిద్యార్థి.

తిండిగింజలప్రభుత్వ వ్యాపారం అనవసరం

లోకసభలో కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవం 28

ప్రస్తుత పరిస్థితిలో తిండి గింజల ప్రభుత్వ వ్యాపారం అనవసరంగా కనబడుతున్నదని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోకసభలో కొన్నిప్రశ్నలకు జవాబిస్తూఅన్నారు.

అవసరమయినప్పుడెల్లా ఉపయోగించగల మంచి ఆయుధం గనుక ప్రభుత్వ వ్యాపారాన్ని పూర్తిగా వమ్ముచేయలేమని ఆయనన్నారు.

ప్రభుత్వ వ్యాపారాన్ని రాష్ట్రాలు వ్యతిరేకించనూ లేదు, అనుకూలించనూ లేదని ఆయనన్నారు. ప్రస్తుతం పంజాబ్ మాత్రమే కొంతవరకూ ప్రభుత్వ వ్యాపారాన్ని అమలుజరుపుతున్నదన్నారు. త్వరలో బహుశా వారు దాన్ని ఎత్తివేయవచ్చును.

అన్ని వస్తువులకూ ధరల్ని నిర్ణయించడానికి వ్యవసాయ వస్తువుల సలహా సంఘాన్ని నెలకొల్పే ప్రశ్నయింకా పరిశీలనలో ఉందన్నారు.

రైతుకుగాని వినియోగ దారునికి గాని నష్టంకలిగించే ఏచర్యనూ తొందరపడి తాను గయికొన నన్నారు.

నారాయణ గూడ బాలికల పాఠశాల వార్షికోత్సవం

హైదరాబాద్, నవంబర్ 28

నారాయణ గూడ బాలికల సకలార్థ సాధకోన్నత పాఠశాల వార్షికోత్సవము శనివారము జరుపబడినది. శ్రీమతి సరళాదేవి ఉత్సవమునకు అధ్యక్షత వహించులేగాక ఉత్సవ సందర్భంగా యేర్పాటు చేయబడిన ప్రదర్శనను ప్రారంభించారు.

ఈపాఠశాలలో 2075 గురు బాలికలు [illegible]నారని, ప్రిన్సిపాల్ గాక [illegible] వర్గంలో 92 గురు ఉన్నారనీ [illegible] 25 గురు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ శ్రీమతి డి. కస్తూరీ ప్రసాద్ పాఠశాల నివేదికలో పేర్కొన్నారు. పాఠశాల అధ్యర్యమున "మాతృభారతి" అను సంచిక ప్రకటించబడుచున్నదని, పాఠశాల గ్రంథాలయంలో 7 వేల గ్రంథాలున్నవని, గ్రంథాలయమునకు ఎన్నో తెలుగు గ్రంథాలను శ్రీమాడపాటి హన్మంతరావు విరాళంగాఇచ్చారని ఆమె తెలిపారు. 1959–60 విద్యా సంవత్సరంలో పాఠశాల ఆదాయము రు. 2,02,862 ఉన్నప్పటికీ అభివృద్ధి పనులకై ఆర్థిక సహాయ అవశ్యకత యుందని, ప్రభుత్వము యిచ్చు ఆర్థిక సహాయాన్ని పెంచాలని శ్రీమతి కస్తూరీ ప్రసాద్ కోరారు.

శ్రీమతి సరళాదేవి విశేషలకు దాదాపు 200 బహుమతులను ప్రదానం చేశారు. ఆతర్వాత"పుత్తడిబొమ్మ పూర్ణమ్మ"అను తెలుగు నాటిక"జూలియస్ సీజర్"అను ఇంగ్లీష్ నాటిక, యితర వినోద కార్యక్రమాలు నిర్వహింపబడినవి. పాఠశాల గౌరవకార్యదర్శి శ్రీమాదిరెడ్డి హన్మంతరావు నాయుడు మొదట సరళాదేవి గారికి స్వాగతం చెప్పారు. శ్రీమతి భారతీ రత్నాకరాంబ ధన్యవాదాలతో ఉత్సవం ముగిసింది.

పోలీసుకాల్పులకు యిద్దరి మరణం

ఢాకా, నవం 28

చిట్టగాంగ్ పట్టణానికి సుమారు ఐదుమైళ్ళ దూరములోగల కాలు ర్టాట్ హరిశ్రామిక ప్రాంతములో మిల్లువారు, పాపువారిపై పోలీసులు నిన్న కాల్పులు జరపగా వెంటనే ఇద్దరు చనిపోవడము, మరొకరు తీవ్రముగా గాయపడటము జరిగింది.

అరెస్టు చేయబడిన ఒక కార్మిక నాయకుని విడుదల చేయడానికి 600 మంది జనపనార కార్మికులు ఆ ప్రాంతములోచేరి ఒక పోలీసు ఆఫీసరును, కానిస్టేబిల్‌ను కొట్టిన సందర్భముగా కాల్పులు జరిగినవని పోలీసు వర్గాల వారన్నారు.

రాకపోకలు

హోం మంత్రి శ్రీ ఎం. నరసింగరావు, నవంబరు 29 తేదీ మధ్యాహ్నం బయలుదేరి హనుమకొండకు వెళ్ళారు. మరునాడు ఉదయం తిరిగి హైదరాబాదుకు వస్తారు.

స్థానికవార్తలు

అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యమున హైద్రాబాదు నగర మండలి యువతీ మండలి హాలులో మహాకవి గురజాడ జయంతి ఉత్సవము 30వ తేదీన సాయంత్రం 6 గంటలకు జరుగనున్నది. శ్రీ గిడుగు సీతాపతిగారు సభకు అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు ఆరుద్ర, అబ్బూరి రామకృష్ణారావు, దాశరథి, గోరాశాస్త్రి, వడ్లమూడి గోపాల కృష్ణయ్యగారలు ప్రసంగిస్తారు. ఆహార వ్యవసాయ శాఖా మాత్యులు శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు బహుమతి ప్రదానం జరుపుతారు.

శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ పర్యటన

హైద్రాబాద్, నవం 28

ఖదీరు మలక్‌పేట విద్యానగర్ హరిజనవాడ నివాసస్థుల యిబ్బందులు గ్రహించుటకు శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ మేయర్, శ్రీ బి.యం.రాజ్ మున్సిపల్ కౌన్సిలర్ వెంట ఆ బస్తీ పర్యటించిరి. ఈ హరిజనవాడకుగల దారిని ఆపివేయ విషయంలో యితరులు ప్రయత్నించినందున మేయర్ ఆదారికి అవసరమయిన 1500 గజాల భూమిని కూడ కార్పొరేషన్ నుంచి సంపాదించి యివ్వగలమనిరి.

బ్యాంక్ ఆఫ్ నాగపూర్ లిమిటెడ్

48 రోజుల మారటోరియం మంజూరు

కొత్తఢిల్లీ, నవం 28

నాగపూర్‌లోని బ్యాంకు ఆఫ్ నాగపూర్ లిమిటెడుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిఫార్సుపైన కేంద్రప్రభుత్వం 48 రోజుల పాటు 1960 నవంబరు 27నుంచి 1961 జనవరి 8 వ తేదీ వరకూ మారటోరియంను మంజూరు చేసినదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాలూకు ఆర్థిక వ్యవహారాలశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలావుంది:- బ్యాంకు ఆఫ్ నాగపూర్‌ను పునర్నిర్మించి బ్యాంకుఆఫ్ మహారాష్ట్ర లిమిటెడుతో సంలీనం చేయాలన్న విషయాన్ని రిజర్వు బ్యాంకు తీవ్రంగా పరిశీలిస్తున్నది. ఆబ్యాంకు డిపాజిటర్ల [illegible] మారటోరియం మంజూరు చేశారు.

మా వద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 187 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 811 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్. హైదరాబాద్.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publication Limitd At the Golkonda Printing Press Hyderabad

2-12-1960 శుక్రవారం సా॥ 2-30 గం॥

గొప్ప విడుదల

[illegible] సంగీతము, ఉత్తమ వినోదములతోనిండి కుటుంబగాథా చిత్రము.

మంజీ రాఫిల్మ్స్ (ప్రైవేట్ లిమిటెడ్) సమర్పించు

* చివరకు మిగిలేది *

(తెలుగు)

తా: సావిత్రి, జాలయ్య, కాంతారావు మరియు రమణారెడ్డి.

దర్శకత్వం : రామినీడు.

ఒకే ప్రాయం:

సాగర్ హైదరాబాద్ (Trupix) | మనోహర్ సికింద్రాబాద్ | రామా వరంగల్

—విజయ విడుదల.